RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 69, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 11 - జూన్ - 2026 , వెల రూ.5/-

## ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు



- అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ట్రంప్ ఒత్తిడితో ఇరాన్‌పై భారీ దాడులను విరమించుకున్న నెతన్యాహు
- లెబనాన్, ఇరాన్ సరిహద్దుల్లో క్షిపణి దాడుల అనంతరం తాత్కాలిక విరామం
- ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌తో అణు ఒప్పందానికి విఘాతం

ఇరాన్‌పై నిరంతరం దాడులు చేస్తూ ఉద్రిక్తతలు పెంచితే అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన ఫోన్ సంభాషణల్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్




- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మిగతా 2లో

## సింగరేణిని దోచుకుంటున్న ప్రభుత్వం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే



- సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు.
- సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు.
- జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు వెల్లడించారని ఆయన వివరించారు.

సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మిగతా 2లో

## మేము 18 గంటలు కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు



- రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు
- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మిగతా 2లో

## ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు?

- హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, ఇతర ఎంపీలకు లేదా?
- నేను ఢిల్లీ వెళ్లినప్పుడల్లా పాలల్లో ఉప్పు వేసినట్లు.. పనులు చేస్తే ఆయనకే పేరొస్తదంటూ కిషన్‌రెడ్డి చెడగొడతారు.. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు పుట్టగతుల్లేకుండా తీర్పిస్తారు
- సీఎంసీ భవనం సహా రూ.1,675 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- 'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు.
- ఆయన సబర్మతీ రివర్‌ఫ్రంట్ కడితే ఆహా.. ఓహో.. అబ్బా అని పొగుడుతారు. కానీ మనకు అవసరమైన మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటారు.
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా?
- మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు?
- ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు?

**ఆ నగరాల పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే..**

**వివక్ష, వితండవాదం వద్దు**

**రాష్ట్రానికి అవసరమైన అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?**



'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు. ఆయన సబర్మతీ రివర్‌ఫ్రంట్ కడితే ఆహా.. ఓహో.. అబ్బా అని పొగుడుతారు. కానీ మనకు అవసరమైన మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మిగతా 2లో

## రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి

ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని వ్యాఖ్య

కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు

పరిహారం ఇస్తేనే..పండ్ల మార్కెట్ నిర్మాణ పనులు సాగనిస్తాం

రైతుల నుంచి భూములు లాక్కొని కోహెడ మార్కెట్ నిర్మిస్తున్నారు

పాలమూరులో కేంద్ర మంత్రులపై సీఎం రేవంత్‌రెడ్డి అహంకారపూరితంగా మాట్లాడారు



రాష్ట్ర

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి మిగతా 2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ**

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సహాయం
- ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి పరిహారం చెల్లింపు



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో సోమవారం జరిగిన భారీ ప్రమాదంపై ప్రధానమంత్రి మిగతా 2లో

## రీల్స్, పకోడీలకే యువత పరిమితం కావాలని కోరుకుంటున్నారు'

**కలిసి ఉంటేనే నిలబడతాం, విడిపోతే పడిపోతాం.. రాహుల్ గాంధీ**

- కలిసికట్టుగా ఉంటేనే నిలబడతామని, విడిపోతే పడిపోతామని లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.
- న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూట్ క్లబ్‌లో నాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ 15 నిమిషాల సేపు ప్రసంగించారు.
- ఈ విషయాన్ని భాగస్వామ్య పార్టీలు గుర్తెరిగి, ప్రధాన రాజకీయ ప్రత్యర్థి బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కోవలసిన అవసరం ఉందన్నారు



న్యూఢిల్లీ: కలిసికట్టుగా ఉంటేనే నిలబడతామని, విడిపోతే పడిపోతామని లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయాన్ని భాగస్వామ్య పార్టీలు గుర్తెరిగి, ప్రధాన రాజకీయ ప్రత్యర్థి బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కోవలసిన మిగతా 2లో

## హిట్లర్ ఆదర్శం కాబట్టే అరాచకాలు



- రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన 'హైడ్రా'ద ఒక హంతక ముఠా లాంటిది..
- ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నియంత హిట్లర్ ఆదర్శం కాబట్టే రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా 2లో

## జీతాలు ఇవ్వకుండా వేధింపులు.. కాంగ్రెస్ సర్కార్‌కు అంగన్ వాడీల ఉసురు తగులుతుంది

- మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డీ.. ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించి, మహిళల పట్ల గౌరవాన్ని నిలబెట్టుకో అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు డిమాండ్ చేశారు.
- రెండు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62వేల మంది అంగన్‌వాడీల కష్టాలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.
- నెలలతరబడి జీతాలు ఇవ్వకుండా అంగన్‌వాడీలను వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు.
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క సాటి మహిళల కన్నీటి గోస అర్థం చేసుకోకపోవడం శోచనీయమన్నారు.
- అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారని, వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు.

**ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించండి**

**ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు..**

**మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మభ్యపెడుతున్నారు.**



మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డీ.. ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించి, మహిళల పట్ల గౌరవాన్ని నిలబెట్టుకో అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు డిమాండ్ చేశారు.రెండు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62వేల మంది అంగన్‌వాడీల కష్టాలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నెలలతరబడి జీతాలు ఇవ్వకుండా అంగన్‌వాడీలను వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. మిగతా 2లో

## కేంద్రం భారీగా నిధులిస్తున్నా ఏం చేయలేదంటారా?



- కేంద్రం దొడ్డు బియ్యం సేకరించి ఏం చేయాలి?
- సింగరేణిలో ఇప్పుడే అవినీతి జరిగిందా?
- మెట్రో టేకోవర్‌కు కేంద్రమే రుణం సమకూర్చింది

అవినీతి, అక్రమాలు, అబద్ధాలు, సంచుల మూటలు మోయడం, పార్టీలు మారడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్థుడే అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నా.. ఏమీ చేయడం లేదంటూ ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. తన మంత్రిత్వ శాఖ రెండేళ్లలో సాధించిన ప్రగతిపై మిగతా 2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు

ఇరాన్‌తో అణు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక దాడులు అమెరికా వ్యూహాలకు అడ్డంకిగా మారడమే ఈ హెచ్చరికకు ప్రధాన కారణం.గత వారాంతంలో లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ దాదాపు 30 బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. దీనికి బదులుగా ఇజ్రాయెల్ కూడా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, పెట్రోకెమికల్ కేంద్రాలపై దాడులు చేసింది. అయితే, ట్రంప్ జోక్యంతో ఇరుదేశాలు ప్రస్తుతానికి దాడులను నిలిపివేశాయి. ఇరాన్‌పై మరింత పెద్ద ఎత్తున దాడులు చేయాలన్న నెతన్యాహు ప్రణాళికను.. ట్రంప్ జోక్యం చేసుకుని విరమింపజేశారు."బీబీ (నెతన్యాహు), నువ్వు జాగ్రత్తగా ఉండాలి.. లేకపోతే త్వరలోనే నువ్వు ఒంటరిగా పోరాడాల్సి వస్తుంది" అని తాను హెచ్చరించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఇరుపక్షాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నందున ఇక యుద్ధాన్ని ఆపాలని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు నెతన్యాహు మాత్రం తమ సరిహద్దు రక్షణ కోసం, ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి ఈ దాడులు తప్పనిసరని సమర్థించుకున్నారు. అమెరికా రక్షణ దళాలు ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో సహాయపడినప్పటికీ, ఇజ్రాయెల్ చేస్తున్న ఎదురు దాడుల్లో మాత్రం నేరుగా పాల్గొనలేదు.

# పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్

నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది.జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు.సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

# సింగరేణిని దోచుకుంటున్న ప్రభుత్వం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే

గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు.బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. రూ.4 వేల కోట్ల ఓడీ (ఓవర్ డ్రాఫ్ట్) ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డితోపాటు బండి సంజయ్ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు.గతంలో సింగరేణిలో 20 వేల ఉద్యోగాలు ఉండే.. కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కారుణ్య నియామకాలు కింద 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. దీంతో ఆ సంస్థలోని 36 వేల మంది ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

# మేము 18 గంటలు కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు

మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

# హిట్లర్ ఆదర్శం కాబట్టే అరాచకాలు

ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నియంత హిట్లర్ ఆదర్శం కాబట్టే రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బెంగళూరు వేదికగా జరిగిన 'ది హిందూ' సదస్సులో (ది హిందూ కాన్‌క్లేవ్) సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం ఏర్పాటు చేసిన హైడ్రా, దాని పనితీరుకు జర్మనీ నియంత ఆడాల్ఫ్ హిట్లర్ చర్యలే స్ఫూర్తి అని ముఖ్యమంత్రి బహిరంగంగా ఒప్పుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆదివారం స్పందించారు. రేవంత్‌రెడ్డి నిరంకుశ, ఫాసిస్ట్ మనస్తత్వం ఇప్పుడు దేశం మొత్తానికి అర్థమైందని ఎద్దేవా చేశారు. 'మీకు స్ఫూర్తి హిట్లర్ ముమ్మాటికి నిజమేం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా ఒక అస్సాసినేషన్ ఏజెన్సీ (హంతక ముఠా) లాంటిది! మీరు నియంతలను పూజిస్తారు, పేదల ఇళ్ల కూల్చివేతలను గొప్పగా చెప్పుకుంటూ మురిసిపోతారు.తెలంగాణ ప్రజలకు మీ నియంత నైజం ముందే తెలుసు.. ఇప్పుడు మీ నోటితోనే మీ ఫాసిస్ట్ ఆలోచనలను దేశం మొత్తానికి స్పష్టం చేసినందుకు ధన్యవాదాలు రేవంత్‌రెడ్డి'అని కేటీఆర్ తన ట్వీట్‌లో విమర్శించారు. 'రేవంత్‌రెడ్డి.. మీలాంటి హిట్లర్ ఆలోచనలు చేసేంత మేధావులం మేము కాదు. అందుకే, మా పదేళ్ల పరిపాలనను మేము డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో, మహాత్మాగాంధీ చూపిన అహింసామార్గంలో, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలల ఆశయాల ప్రాతిపదికన నడిపించాం'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## కేంద్రం భారీగా నిధులిస్తున్నా ఏం చేయలేదంటారా?

మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత ఆయన విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల ప్రశ్నలకు కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. 'ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రం రూ.26 వేల కోట్లు వ్యయం చేస్తోంది. రాష్ట్రంలో పండిస్తున్న దొడ్డు బియ్యాన్ని ప్రజలకు ఉచితంగా ఇవ్వలేకపోతున్నారు. వారికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. అలాంటప్పుడు కేంద్రం దొడ్డు బియ్యాన్ని సేకరించి ఏం చేయాలి? దొడ్డు బియ్యం రాష్ట్ర ప్రజలే తిననప్పుడు మిగిలిన రాష్ట్రాల ప్రజలు తినాలని ఎలా చెప్తాం? దేశంలోని గోదాములన్నీ బియ్యంతో నిండిపోవడం, రబీ సీజన్‌లో భారీగా ధాన్యం వస్తుందన్న ఉద్దేశంతోనే మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో కేవలం 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు ఉంటే.. ప్రభుత్వం మాత్రం ఏకంగా 70 లక్షలకు పైగా ధాన్యం కొనుగోలు చేసినట్లు చెబుతోంది. రాష్ట్రంలో పండించే సన్న ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు క్వింటాల్‌కు రూ.4,500కు విక్రయిస్తూ.. ఇక్కడకు మాత్రం రూ.3,500 క్వింటాల్‌కు కొనుగోలు చేసిన బియ్యం సరఫరా చేస్తున్నారు. పది రకాల ధాన్యాలకు బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్?చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సన్న ధాన్యానికి ప్రకటించి.. ఇప్పుడు అది కూడా ఇవ్వడం లేదు..' అని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. 'ఎల్ అండ్ టీ నుంచి మెట్రో స్వాధీనానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే.. రైల్వేనే రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 13,500 కోట్లు రుణాన్ని ఇచ్చింది. అంతేకాక మెట్రో రెండో దశకు అయ్యే వ్యయంలో 50 శాతం కేంద్రం భరించడానికి సిద్ధంగా ఉంది. అలాగే మిగిలిన 50 శాతం నిధులను రుణ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవడానికి కూడా అంగీకారం తెలిపింది. మెట్రో టేకోవర్ పూర్తయ్యాక తిరిగి డీపీఆర్ పంపించాలి. అలా పంపించిన డీపీఆర్‌ను కేంద్రంలోని మెట్రోబోర్డు, అలాగే ఇతర మంత్రిత్వ శాఖలు పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తాయి.ఆ తర్వాత వాటిని కేబినెట్ ఆమోదానికి పంపుతాయి.

# ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు?

ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా? మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు? ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు? ఈ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక్కడి ఎంపీలకు లేదా? నగర తాగునీటి అవసరాలకు గోదావరి, సింగూరు జలాలు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్, మూసీ ప్రక్షాళనలకు అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.'మున్సిపల్ వార్డు ఎన్నికలకు సైతం మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఇక్కడి మన మోరీలో మురికి తీయాలంటే మోదీ వస్తారా? అందుబాటులో ఉండి పనులు చేసేవారిని, ఇక్కడి సమస్యలు తెలిపిన వారిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి..' అని అన్నారు. 'పదేపదే నేనేం చేశాననిఅడుగుతున్న వాళ్లు.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ పదేళ్లలో, ప్రధాని మోదీ పన్నెండేళ్లలో ఏం చేశారో చెబితే.. గత రెండేళ్లలో నేనేం చేశానో చెబుతా. ఈ అంశంపై అసెంబ్లీలో నాలుగు రోజులు చర్చ పెడతాం. నేనేం చేశానో, ఏం ప్రణాళికలున్నాయో పీఏసీ చైర్మన్ గాంధీతోనే చెప్పిస్తా..' అని చెప్పారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మియాపూర్‌లో దాదాపు రూ.1,675 కోట్ల విలువైన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనం సహా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. 'రాజకీయాలు, జెండాలు, అజెండాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివక్ష, వితండవాదం లేకుండా ప్రతిపక్ష పార్టీలు ముందుకు రావాలి. 2009 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు రాజకీయం చేద్దాం.. అప్పటిదాకా అభివృద్ధికి సహకరించాలి. చేతనైతే కేసీఆర్, కిషన్‌రెడ్డి విలువైన సూచనలివ్వాలే కానీ, అబద్ధాలు, అవినీతి, అహంకారంతో అడ్డుపడొద్దు. మీ చీకటి ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు.నేను ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రుల్ని కలిసిన ప్రతిసారీ మూడు రోజుల తర్వాత వారిని కలిసి.. పాలల్లో ఉప్పు వేసినట్లు.. పనులు చేస్తే ఆయనకే పేరొస్తదని కిషన్‌రెడ్డి చెడగొడతారు. ఇలాగే అభివృద్ధికి అడ్డం పడితే రాబోయే రోజుల్లో ప్రజలు పుట్టగతుల్లేకుండా తీర్పు ఇస్తారు. మీరు మళ్లీ ఢిల్లీ వెళ్లకుండా చేస్తారు..' అని ముఖ్యమంత్రి అన్నారు. 'ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నివసించే ఢిల్లీలో కాలుష్యం సమస్య. ముంబైలో వరదనీరు, ట్రాఫిక్, మురికివాడల సమస్యలు. ఐటీకి పేరెన్నికగన్న బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. ఇంటినుంచి వెళ్తే ఎయిర్‌పోర్టుకు చేరేందుకు ఎంత సమయం పడుతుందో తెలియదు. చెన్నైలో అపార్ట్‌మెంట్లు, కాలనీలు వర్షమొస్తే నీళ్లలోనే. కోల్‌కతాలో బయటకు వెళ్లినవారు ఇంటికి ప్రాణాలతో తిరిగి వస్తారో లేదో తెలియని శాంతిభద్రతల సమస్య. వాటి తీవ్రతను అర్థం చేసుకునే హైదరాబాద్‌కు ఆ దుస్థితి రాకుండా నిపుణుల సూచన మేరకు మూడు కార్పొరేషన్లు చేశాం. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమయ్యేలా సరిహద్దులు నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు.

పేదల కోసం లక్ష ఇళ్లు

'కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఆడబిడ్డలు.. ఆదానీ, అంబానీలతో, కార్పొరేట్ దిగ్గజాలతో పోటీ పడుతున్నారు. వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు పెట్రోలు బంకుల నిర్వహిస్తున్నారు. అమెజాన్‌లో ఇందిరా మహిళాశక్తి స్టాల్స్ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. ఆడబిడ్డలకు ప్రథమ ప్రాధాన్యం, నిరుద్యోగ యువతకు ద్వితీయ ప్రాధాన్యం ఇస్తున్నాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్పోర్ట్స్ స్కూళ్లు వంటివి ఏర్పాటు చేస్తున్నాం. మహానగరంలో పేదల కోసం లక్ష ఎల్‌ఐజీ, ఎంఐఈ ఇళ్లు కడతాం.

గాజుల రామారంలో అంతర్జాతీయ స్థాయిలో బస్ టెరి?మనల్

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గాజుల రామారంలో వెయ్యి ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో బస్ టెరి?మనల్ పనులు త్వరలో ప్రారంభించనున్నాం. సీఎంసీ కార్యాలయాన్ని సైతం ఐటీ కార్పొరేట్ కంపెనీల కార్యాలయాలను తలపించేలా నెట్‌జీరోగా నిర్మిస్తాం..' అని సీఎం చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రాబోయే కాలంలో విశ్వనగరంగా ఎదిగేందుకు పనులు చేపడతామని చెప్పారు. శేరిలింగంపల్లిలో 1,500 ఐటీ సంస్థలు ఉండగా, 10 లక్షల మంది పనిచేస్తున్నారని, వారికి రవాణా, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుదని అన్నారు.

ఒకేచోట 11 ప్రాజెక్టులకు శంకుస్థాపన

గచ్చిబౌలి: సీఎంసీ, విద్యాశాఖ, హెచ్ఎండీఏ, ఆర్అండ్‌బీ శాఖల నిధులతో ఒకేచోట 11 ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. మియాపూర్‌లోని లక్ష్మీనగర్‌లో వేదిక వద్ద ఈ మేరకు 11 శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. సీఎంసీ ప్రధాన కార్యాలయం, మియాపూర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్, శేరిలింగంపల్లి ఆర్ఓబీ నిర్మాణం, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు కోసం ప్రధాన వంతెన, పలు రోడ్లు, ఆర్వోబీలు, యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ తదితర అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమానంతరం పక్కనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.కాగా ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌తో తయారు చేసిన శాలువ, బొకెతో సీఎం రేవంత్‌రెడ్డిని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన సన్మానించారు. వాటర్ పెట్ బాటిల్స్ వ్యర్థాలతో శాలువ తయారు చేయగా, బొకెను షాంపు బాటిల్స్ వ్యర్థాలతో రూపొందించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన కుర్చీలలో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు కూర్చున్నారు. దుండిగల్‌లో ఏర్పాటు చేయనున్న చెత్త ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్ నమూనాను సీఎం పరిశీలించారు.నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు.

# జీతాలు ఇవ్వకుండా వేధింపులు.. కాంగ్రెస్ సర్కార్‌కు అంగన్ వాడీల ఉసురు

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క సాటి మహిళల కన్నీటి గోస అర్థం చేసుకోకపోవడం శోచనీయమన్నారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారని, వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి ఆ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించామన్నారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకొచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని, కానీ రెండున్నరేండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రెటేరియట్‌కు పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి కర్కశంగా వ్యవహరించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి.. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీకొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండని హితవు పలికారు. అంగన్‌వాడీల వేతనాలను చెల్లించాలని, అప్ గ్రేడ్ చేసిన మినీ అంగన్‌వాడీలకు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న పెంచిన వేతనాలను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు అన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీతాలు చెల్లించడం లేదంటూ బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని రేవంత్ మభ్యపెడుతున్నారని ఆగ్రహించారు. అంగన్‌వాడీలకు ముందు జీతాలు చెల్లించి మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న గౌరవాన్ని నిరూపించుకోవాలన్నారు. రెండు నెలలుగా జీతాలు అందక 62 వేల మంది అంగన్‌వాడీలు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు'రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62 వేల మంది అంగన్‌వాడీ సోదరీమణుల కష్టాలు మీకు కనిపించడం లేదా?. నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుంది. సాటి మహిళల కన్నీటి గోసను మహిళా మంత్రిగా ఉన్న సీతక్క అర్థం చేసుకోకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారి గౌరవాన్ని పెంచారు. వారు వర్కర్లు కాదని, టీచర్లని పేర్కొంటూ హోదాను ఉన్నతీకరించారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది.కానీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.7,800కు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800కు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18వేలకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మాయమాటలు చెప్పి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక అబద్ధాల ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి ఉంది. సమస్యల పరిష్కారం కోసం 'ఛలో సెక్రటేరియట్' పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది.అంగన్‌వాడీలపై పోలీసులను ప్రయోగించి దుర్మార్గమైన చరిత్రను కాంగ్రెస్ మూటకట్టుకుంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీ కొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండి. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీల వేతనాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ పోస్టు పెట్టారు.మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డి.. ముందు అంగన్ వాడీలకు జీతాలు చెల్లించి, మహిళల పట్ల నీకున్న గౌరవాన్ని నిలబెట్టుకో అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హితవు పలికారు. ఈ మేరకు హరీశ్ రావు ఓ ప్రకటన విడుదల చేశారు.రెండు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62వేల అంగన్ వాడీ సోదరీమణుల కష్టాలు మీకు కనిపించడం లేదా..? నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా అంగన్ వాడీలను వేదిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుందన్నారు. మహిళా మంత్రిగా ఉన్న సీతక్క సాటి మహిళల కన్నీటి గోస అర్థం చేసుకోకపోవడం శోచనీయమని హరీశ్ రావు పేర్కొన్నారు.అంగన్ వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్ వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. బాధితులకు అవసరమైన తక్షణ సహాయాన్ని స్థానిక అధికారులు అందజేస్తారని తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.మృతుల కటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయక నిధి నుంచి రూ.2 లక్షల పరిహారాన్ని మోదీ ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50,000 సాయం అందజేస్తామని తెలిపారు.

ప్రమాదం ఇలా..

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సోమవారం భారీ ప్రమాదం జరిగింది. ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మోల్టెన్ మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 8 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రమాద కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని ప్రకటించారు.విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన దురదృష్టకర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ మేరకు స్పందించిన ప్రధాని మోదీ, మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదేవిధంగా, ఈ ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు స్థానిక అధికారులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇవాళ సాయంత్రం విశాఖ స్టీల్ ప్లాంట్ వేడి ఉక్కు ద్రవం ఉన్న ల్యాడిల్ విస్ఫోటనం చెందడంతో 9 మంది కార్మికులు మృతి చెందడం తెలిసిందే. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఎప్పుడూ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని, కానీ జగన్ రెడ్డి రోజూ లైన్ దాటుతారని చెప్పారు.

# రీల్స్, పకోడీలకే యువత పరిమితం కావాలని కోరుకుంటున్నారు'

అవసరం ఉందన్నారు. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూట్ క్లబ్‌లో నాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ 15 నిమిషాల సేపు ప్రసంగించారు. కూటమి పార్టీలు ఒకరిపై మరొకరు పైచేయి సాధించాలని అనుకోకుండా కలిసి కట్టుగా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని, బీజేపీ నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.'ఓటు చోరీ' వంటి పలు అంశాల విషయంలో భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం లోపించడం, కూటమిలో భాగస్వామ్యం కలిగిన కొన్ని పార్టీలు కాంగ్రెస్‌పై తరచూ విమర్శలు చేస్తుండటంపై రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేసారు. గత లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావిస్తూ, బీజేపీని ఓడించడం కష్టమేమీ కాదని, అయితే అంతర్గత కుమ్ములాటతోనే మనకు మనం బలహీనమవుతున్నాయనే విషయాన్ని విపక్షాలు గుర్తించాలని సూచించారు.2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించినప్పటికీ ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్లకే పరిమితమైంది. 2019లో 52 సీట్లు మాత్రమే సాధించిన కాంగ్రెస్ పార్టీ అనంతరం జరిగిన 2024 ఎన్నికల్లో 99 స్థానాలు గెలుచుకుంది. ఇటీవల లోక్‌సభలో విపక్షాలన్నీ ఏకతాటిపై నిలబడటంతో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లు వీగిపోయింది.నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల జరిగిన సుమారు నెలరోజుల్లోనే 'ఇండియా' కూటమి తాజాగా ఢిల్లీలో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో అస్సాం, బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించగా, కేరళలో కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాడులో టీవీకే విజయ్ విజేతగా నిలిచారు. పూర్తి మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల మద్దతుతో అధికారం చేపట్టారు. కాగా, మూడేళ్ల క్రితం జాతీయ స్థాయిలో ఏర్పడిన 'ఇండియా' కూటమి ఇకనుంచి ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం కావాలని న్యూఢిల్లీ సమావేశంలో నిర్ణయించారు. తదుపరి సమావేశం వచ్చే ఆగస్టులో హైదరాబాద్‌లో జరుపుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.'మన దేశ యువత ప్రశ్నించకుండా, కళ్లు తెరిచి నిజాలు చూడ కుండా.. రీల్స్ చేసుకుంటూ, పకోడీలు వేపుకుంటూ ఉండిపోవాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. సీబీసఈ ఆన్‌స్కీన్ మూల్యాంకనం (ఓఎ?సఎమ్) విధానంలో జరిగిన అక్రమాలను ఎత్తిచూపిన 18 ఏళ్ల విద్యార్థి సార్థక్ సిద్ధాంత్, ఎథికల్ హ్యాకర్ నిసర్గలను ఆదివారం ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. సార్థక్ సిద్ధాంత్‌తో తాను భేటీ అయిన వీడియోను ఎక్స్ పంచుకుంటూ.. ఇది ప్రభుత్వంపై యువత సాధించిన విజయమని పేర్కొన్నారు. దేశంలో మీడియాసంస్థలు, దర్యాప్తు ఏజెన్సీలు కూడా చేయలేని పనిని, ఈ ఇద్దరు యువకులు చేసి చూపించారని కొనియాడారు.

# రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి

కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చే వరకు కోహెడలో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు జరగనివ్వమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కోహెడలో 239 ఎకరాల్లో ప్రతిపాదించిన ఫ్రూట్ మార్కెట్ ప్రాజెక్టు భూములు రైతులవని, వారి నుంచి భూములను సేకరించి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుందన్నారు.ఇప్పటికే అక్కడ ఫ్రూట్ మార్కెట్ అందుబాటులో ఉందని, అయినా, రైతుల భూములను సేకరించి, వాటిని ఇతర ప్రయోజనాల కోసం వినియోగించే ప్రయత్నం జరుగుతోందని, ఈ భూసేకరణను రైతులు మొదటి నుంచే వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా, వారి భూములను స్వాధీనం చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ఆయా రైతులను అరెస్టు చేశారని, సాయంత్రం వారిని విడుదల చేశారని తెలిపారు. పాలమూరు జిల్లాలో కేంద్ర మంత్రులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు స్థాయికి తగినవి కాదన్నారు.సీఎంతోపాటు కాంగ్రెస్ నాయకులు తమ భాషను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. బీజేపీ తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిన నిధులు, ప్రాజెక్టులు, జాతీయ సంస్థలపై బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఏమిచ్చిందో చెప్పే ధైర్యం ఉంటే తేదీ, సమయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ గేట్ వద్ద అయినా చర్చకు సిద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేస్తే, తాము కూడా వివరాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్.ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. విన్సెంట్ కీమర్(జర్మనీ)పై అతడు గెలుపొంది నార్వే చెస్ టోర్నీ టైటిల్ విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద రికార్డు సృష్టించాడు.ఈ నేపథ్యంలో సోమవారం తమిళనాడు సిఎం విజయ్‌ని సెక్రటేరియట్‌లో అతడు తన తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశాడు.

## కొండాపూర్ అటవీ ప్రాంతంలో
# చిరుత పులి, దాని పిల్లల సంచారం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 10:సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుత పులి తన పిల్లలతో కలిసి సంచరిస్తున్నట్లు సమాచారం అందింది. మంగళవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో కామారెడ్డి నుంచి సిరికొండ వైపు వస్తున్న వాహనదారులు రోడ్డును దాటుతూ వెళ్తున్న చిరుత పులి మరియు దాని పిల్లలను గమనించినట్లు తెలిపారు. ఈ ఘటనతో కొండాపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అటవీ ప్రాంతాల సమీపానికి వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పిల్లలు, పశువులను ఒంటరిగా బయటకు పంపవద్దని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. చిరుత పులి తన పిల్లలతో సంచరిస్తున్న సమయంలో మరింత అప్రమత్త అవసరమని, ఎవరైనా అడవి జంతువులు కనిపిస్తే వాటిని రెచ్చగొట్టకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

## మోదీ చారిత్రాత్మక మైలురాయికి రామడుగులో ప్రత్యేక పూజలు

-- బీజేపీ ఆధ్వర్యంలో అర్చనలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 10:భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా సేవలందిస్తూ చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కి అభినందనలు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామడుగు గ్రామంలోని శ్రీ రామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొని ప్రధాని మోదీ దేశాభివృద్ధి, సుశాసనం, పేదల సంక్షేమం, జాతీయ భద్రత, భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత పెంచేందుకు చేసిన సేవలను కొనియాడారు.భారతదేశంలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించిన మోదీ గారు మరింత ఆయురారోగ్యాలతో దేశానికి సేవలందించాలని, దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రతి భారతీయుడి జీవితంలో సుఖసంతోషాలు నెలకొనాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొని ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా
## ప్రారంభమైన టీజీఐఐసీ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు (రాజూశీతీం వీవవ్ 2026) హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు.ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు.క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు.ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో స్టేడియం లో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని
## వేం నరేందర్ రెడ్డి ను కలిసిన రెడ్డి ఐక్య వేదిక
## రాష్ట్ర ఉప అధ్యక్షులు దోనూర్ పాండురంగ రెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి చర్చించడం జరిగింది ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తో మాట్లాడి త్వరలో నే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి. అధ్యక్షులు చంద్రారెడ్డి సంగారెడ్డి జిల్లా బాధ్యులు విష్ణువర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫసల్వాది గ్రామ సభలో
# పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్ " సందేశంతో ప్రజలకు అవగాహన..., గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది- డీజీపీ. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఫసల్వాది గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫసల్వాది గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ సభ వేదికగా ఈ రోజు నుంచి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించనిది గ్రామంలోకి ఎవరికీ అనుమతి లేదని తీర్మానం చేసుకుంటున్నట్లు తెలిపారు. "[illegible]" విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ పోలీసు శాఖ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలపై తమ ఫసల్వాది గ్రామంలో అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తం చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ గారు ఫసల్వాది గ్రామానికి రావడం "అరైవ్ అలైవ్ " కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు, పాదచారులు అనేకులు ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకు ముఖ్య కారణం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని అన్నారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్ " అంటే మన ప్రయాణం సురక్షితంగా సాగి, గమ్యస్థానానికి క్షేమంగా చేరుకోవడం అని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. [illegible] చెదిపోతుందని, సీటు బెల్ట్ వేసుకుంటే అసౌకర్యంగా ఉంటుందని భావించి అజాగ్రత్తగా వ్యవహరించవద్దని అన్నారు. కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబానికి కలిగే నష్టం తీర్చలేనిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఫసల్వాది గ్రామ సభ, "అరైవ్ అలైవ్ " కార్యక్రమానికి ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న మొబైల్ ఫోన్ కొనుగోలు చేస్తేనే, స్క్రీన్ గార్డ్ వేయిస్తామని, మొబైల్ కంటే మన ప్రాణాలు, మన ప్రయాణం ఎంతో విలువైనవని గుర్తించాలని సూచించారు. కావున మన ప్రాణరక్షణలో భాగమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు.కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులందరూ సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదని, మద్యం సేవించినట్లయితే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని తెలిపారు. పండుగలకు అల్లుళ్లకు కొత్త బట్టలు బహుమతిగా ఇచ్చే సంప్రదాయం తెలంగాణ ప్రజలదని, తన తరఫున ఒక సూచనగా వారి ప్రాణరక్షణకు ఉపయోగపడే హెల్మెట్‌ను బహుమతిగా ఇస్తే మరింత మంచిదని అన్నారు.రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. "గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది" అనే భావనతో "అరైవ్ అలైవ్ " సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా భాషబోయిన వీరన్న జన్మదిన వేడుకలు



తిరుమలాయపాలెం/జూన్ 10/నేటిశుభోదయ:తిరుమలాయపాలెం మండలం పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు తిరుమలాయపాలెం మండలం దీ=ా పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోబుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వీరన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ:- పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సేవకు వీరన్న చేస్తున్న కృషి అభినందనీయమని, ఉత్సాహభరిత వాతావరణంలో వీరన్న సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో చంద్రుతండా మాజీ సర్పంచ్ బోడ మంచ నాయక్, శుద్ధవాగు తండా సర్పంచ్ బానోత్ ఆర్మీ రవి, పిండిప్రోలు ఉప సర్పంచ్ చామకూరి రాజు, గోల్ తండా ఉప సర్పంచ్ షేక్ చందు, మాజీ సర్పంచులు గంట కృష్ణ, బండ్ల సురేష్, వనవాసం వెంకట్ రెడ్డి, పోలే పొంగు రామచంద్రు, జక్కుల వీరన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, సైదులు, షేక్ సలీం, శ్రీకాంత్, కొత్తపల్లి మహేష్, గుగ్గిళ్ల అశోక్, మల్లయ్య, బానోతు బిక్య, వీరమల్లు, జినక రమేష్, బోడ జగదీష్, బానోత్ రమేష్, మంగ్య, రాంబాబు, వీరన్న తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మండల దీ=ా పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వీరన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సేవకు వీరన్న చేస్తున్న కృషి అభినందనీయమని, ఉత్సాహభరిత వాతావరణంలో వీరన్న సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో చంద్రుతండా మాజీ సర్పంచ్ బోడ మంచ నాయక్, శుద్ధవాగు తండా సర్పంచ్ బానోత్ ఆర్మీ రవి, పిండిప్రోలు ఉప సర్పంచ్ చామకూరి రాజు, గోల్ తండా ఉప సర్పంచ్ షేక్ చందు, మాజీ సర్పంచులు గంట కృష్ణ, బండ్ల సురేష్, వనవాసం వెంకట్ రెడ్డి, పోలే పొంగు రామచంద్రు, జక్కుల వీరన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, సైదులు, షేక్ సలీం, శ్రీకాంత్, కొత్తపల్లి మహేష్, గుగ్గిళ్ల అశోక్, మల్లయ్య, బానోతు బిక్య, వీరమల్లు, జినక రమేష్, బోడ జగదీష్, బానోత్ రమేష్, మంగ్య, రాంబాబు, వీరన్న తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## బాలిక అత్యాచార నిందితున్ని కఠినంగా శిక్షించాలి




తిరుమలాయపాలెం/జూన్ 10/నేటి శుభోదయ:12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, బిల్డింగ్ పైనుంచి తోసేసిన లారీ డ్రైవర్ మొహమ్మద్ గౌస్ నీ.వెంటనే అరెస్టు చేయాలి మూడంతస్తుల భవనం పైనుంచి బాలికను తోసేయడంతో, బాలిక పరిస్థితి విషమం.నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి .ఓ. డబ్ల్యు) పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన డిమాండ్. ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ లో 12 సంవత్సరాల మైనర్ బాలికపై ఓ ప్రబుధుడు లారీ డ్రైవర్ అత్యాచార చేయడానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రగశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని బుధవారం మాట్లాడుతూ ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ ప్రాంతంలో ఈ దుర్ఘాడన జరగటం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమె అన్నారు. ఘటనపై తక్షణమే పోలీసులు ఉన్నతాధికారులు కలగజేసుకొని సమగ్ర విచారణ చేయాలని బాలికలు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసిన ది. ఎలాంటి రాజకీయ వచ్చేళ్లకు లొంగకుండా పోలీస్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని. బాలికకు మెరుగైన వైద్యం ప్రభుత్వం ఖర్చులతో అందించి లారీ డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సరోజినీ డిమాండ్ చేశారు.

## బోనకల్ శాంతి నిలయం లో
## దివ్యాంగుల మధ్య మాగి ముఖేష్ పుట్టినరోజు వేడుకలు





రాథోడ్, బోనకల్, జూన్ 10 ::స్థానిక బోనకల్ శాంతి నిలయంలో బుధవారం నాడు అక్కడ నివసిస్తున్న దివ్యాంగుల మధ్య మాగి ఫౌండేషన్ ఫౌండర్ మాగి ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాగి ముఖేష్ కుటుంబ సభ్యులు దివ్యాంగులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. శాంతి నిలయం నిర్వాహకులు మాగి ముఖేష్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ సెక్రటరీ మాగి ప్రశాంతి, మాగి ఫౌండేషన్ సభ్యులు మాగి యశ్వంత్, జిల్లా వాణి మండల రిపోర్టర్ జగదీష్,ప్రజా వేదిక మండల రిపోర్టర్ తెల్లబోయిన సుమన్, కొమ్మినేని భాస్కర్, వైయస్సార్సీపి బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేష్, రమేష్ సహకరించిన మిత్రులు కూరపాటి సురేష్, సర్దార్,తాళ్లూరి సురేష్, గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, కొండ గోపి, మర్రి కరణం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

పోలీసు కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి ప్రాణాలకు రక్షణగా నిలిచే అత్యవసరమైన అంశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలం నాయకులగూడెం గ్రామంలోని పీవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రామసభ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంతో మంది కుటుంబాల జీవితాలను కాపాడుతుందన్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడానికి ఇది దోహదపడుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత వహించడం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎన్నో ప్రాణాంతక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ను ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు పక్కన కూర్చున్న వారు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. వాహనాన్ని పరిమిత వేగంతో మాత్రమే నడపాలని, వేగం పెరిగే కొద్దీ ప్రమాదాలు జరిగే అవకాశం, వాటి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం, మత్తు పదార్థాలను సేవించి ఎప్పుడూ వాహనం నడపకూడదన్నారు. ఇది మీ ప్రాణాలకే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లలో మాట్లాడటం, మెసేజ్ చేయడం వంటివి చేస్తే మీ ఏకాగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్, బోర్డులు, సూచికలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలన్నారు. వాహనదారులు సైతం పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికేట్ వెంట ఉంచుకోవాలన్నారు.ఇటీవల కూసుమంచి మండలంలో యాక్సిడెంట్ కు గురైన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు ప్రజలకు తెలియజేశారు.అదేవిదంగా ప్రమాదానికి గురై చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధర్మ తండా చెందిన జర్పుల లలిత కుమారుడు సందీప్ యాక్సిడెంట్ గురై చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ టి సంజీవ్ కూసుమంచి ఎస్ ఐ నాగరాజు తిరుమలయపాలెం ఎస్ ఐ జగదీష్, నేలకొండపల్లి ఎస్ ఐ సంతోష్, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ ఎస్ ఐ స్రవంతి, పిఎస్ఐ దివ్య, కూసుమంచి ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఏవో , ఎంఈఓ, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, ఇతర అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ కాంచారి సైదమ్మ, గ్రామ ప్రజలు విద్యార్థినులు పాల్గొన్నారు.



## విద్యాదాతకు విశిష్ట సన్మానం

**- డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కు ఘన సన్మానం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యా, సామాజిక, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మందికి స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, పులిపాటి విద్యాసంస్థల అధినేత, ఖమ్మం పౌర సమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండోసారి నియమితులైన సందర్భంగా పులిపాటి నగర్-2లోని పులిపాటి మినీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 2008లో భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా వాగ్దేవి విద్యా పురస్కారం అందుకున్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, పులిపాటి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు విద్య, ఆర్థిక సహాయం, అన్నదాన సేవలు అందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. సమాజంలో ఆపద్బాంధవుడిగా, విద్యాదాతగా ఆయన సాధించిన గుర్తింపు అభినందనీయమన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర్నాథ్ లక్ష్మీనారాయణ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరిగి బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రముఖులు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిద్ధంశెట్టి శ్రీకాంత్, కోదుమూరు భద్రయ్య, కోదుమూరు జగన్నాథం, మాశెట్టి వరప్రసాద్, కొంకిమళ్ల మృత్యుంజయ గుప్తా, పాలవాయి వెంకటేశ్వర్లు, దాస శ్రీనివాసరావు, వజినేపల్లి చంద్రశేఖర్ గుప్తా, తేలుకుంట్ల ఓంకార్, వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, విద్యాల విశ్వనాథ్ గుప్తా, కాజా వెంకటేశ్వరరావు, సుగ్గల శ్రీహరి, గోపాలరావు, తాడికొండ అరవింద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పులిపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## పంట వ్యర్థాలను తగలబెడితే జరిమానా తప్పదు




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పంట వ్యర్థాలను రైతులు పొలాలలో తగలబెడు తున్నారని అలా చేస్తే జరిమానా తప్పదని కొత్తకొత్తూరు సర్పంచ్ మాళోత్ కళావతీ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నటం వలన అనేక ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. కాదని తగలబెడితే ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న వ్యవసాయ సీజన్లో రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో అప్రమతంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు ఇంటి పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు గుగులోత్ వెంకటి, పాగర్తి శ్రీను, ఠాగూర్ రామ్సింగ్, పంచాయతీ కార్యదర్శి రవి, జీపీవో జానిమియా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దేవాలయం వార్షికోత్సవం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని మంగాపురంతండా లోని శ్రీ రామాలయ 15 వ వార్షికోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం లోని ఉత్సవమూర్తు విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. శ్రీరామ నామస్మరణంతో దేవాలయం మారుమోగింది. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హైద్రాబాద్ కు చెందిన శ్రీ హరిహార నాట్యాలయం వారి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో



చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి. సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, రాజారాంపేట సోసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, గోబ్రియా నాయక్ తో పాటు రామాలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలి

**: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా తమ వంతుగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో గల వైరా రోడ్డు గల పాలెపు అక్కమ్మ ఎంక్లేవా లో స్కిన్ కేర్ హాస్పిటల్ ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరంతరం పేద బుడుగు బలహీన వర్గాలకు వైద్య అందుబాటులో ఉండే విధంగా తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ పునకొల్లు నీరజ, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, ఇతర తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు- మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం- పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి- స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి- 3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు- మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి- ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించాలి - అనామలీ ఓటర్ల సమస్యలను పూర్తి ప్రక్రియ ద్వారా పరిష్కరించాలి- ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 10 లక్షల మంది వరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. వివిధ కారణాల వల్ల మిగిలిన 20 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. అనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో అనామలీలను గణనీయంగా తగ్గించగలిగామని, గతంలో 30 శాతం ఉన్న అనామలీలను ప్రస్తుతం 20 శాతానికి తగ్గించామని తెలిపారు. 80 శాతం మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో సిస్టమ్ ద్వారా గుర్తించిన అనామలీలకు నోటీసులు జారీ చేసి పరిశీలన చేపడతామని చెప్పారు. తండ్రి-కొడుకు సంబంధంగా మ్యాపింగ్ చేసిన ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నా, తాత-మనవడు సంబంధంగా నమోదు చేసిన వారి మధ్య తక్కువ వ్యత్యాసం ఉన్నా వాటిని అనామలీలుగా పరిగణించి నోటీసులు జారీ అవుతాయని తెలిపారు. అనామలీల సమస్య పరిష్కారానికి పూర్తి ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలు గల ప్రతి అనామలీ ఓటరుకు నోటీసులు జారీ చేసి, వారి వివరణలు స్వీకరించి సవరణలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరుస్తామని తెలిపారు. అనామలీలుగా గుర్తించిన ఓటర్ల వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు జూలై 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. పాత ఎస్ఎస్ఆర్ జాబితాలో ఉండి మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని, రేషన్ కార్డును గుర్తింపు పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని ఓటర్ల ప్రస్తుత స్థితి, గ్రామంలోనే నివసిస్తున్నారా, జీవించి ఉన్నారా లేదా, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనన తేదీలను కూడా పరిశీలిస్తామని చెప్పారు. జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు. జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు స్వీకరిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బీఎల్వో వివరాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, రమేష్, పి. నాగరాజు, బీజేపీ ప్రతినిధులు రాజేష్, వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాలరావు, సత్యనారాయణ, సిపిఎం డి.తిరుపతి, ఎన్.వీరబాబు, ఆప్ ప్రతినిధి పి.శ్రీనివాస్, టీడీపీ పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, బిఎస్పి సిహెచ్ నాగేశ్వర రావు, ఎం.నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరువైంది

**ప్రధానమంత్రి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు**

**: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు**



హైదరాబాద్, జూన్ 10: దేశాభివృద్ధి, ప్రజాసేవ, సుశాసనానికి ప్రతీకగా నిలిచిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వం భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ . రాంచందర్ రావు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సుదీర్ఘ ఆయురారోగ్యాలు, నిరంతర ప్రజాసేవ కోసం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం, జాతీయ భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి రంగాల్లో భారత్ కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల మధ్య భారతదేశ ప్రతిష్ఠను పెంచడంలో మోదీ గారి పాత్ర అత్యంత కీలకమైందని ఆయన అన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై భారత త్రివర్ణ పతాక గౌరవం మరింత ఎత్తుకు చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. వికసిత భారత్-2047 లక్ష్య సాధనకు మోదీ గారి దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, అంకితభావం దేశ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని రామచంద్రరావు పేర్కొన్నారు. దేశం స్వావలంబన, సాంకేతిక ప్రగతి, పారిశ్రామికాభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవ కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశ అభ్యున్నతి కోసం మోదీ గారి నాయకత్వం మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. బలమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన, సమర్థవంతమైన భారత నిర్మాణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఖమ్మం లో విజేత సూపర్ మార్కెట్ ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మమత రోడ్ లో విజేత సూపర్ మార్కెట్ ను బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. 1999 లో సూపర్ మార్కెట్ రంగంలో మొదటి బ్రాంచ్ స్థాపించి, నేడు "విజేత సూపర్ మార్కెట్ " ఒక బ్రాండుగా నిలిచిందని తుమ్మల కొనియాడారు.

27 సంవత్సరాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వినియోగ దారులకి, నిత్యావసర వస్తువులతో అత్యున్నతమైన నాణ్యమైన సేవలు అందించిన విజేత ఇప్పుడు మన ఖమ్మం లో 117వ శాఖ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.

ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. విజేత సూపర్ మార్కెట్స్ ఛైర్మెన్ మురకొండ జగన్మోహన్ రావు మాట్లాడుతూ తమను నమ్మిన మా కస్టమర్ లకు, ఖాతాదారులకు, అండగా నిలిచినా డిస్ట్రిబ్యూటర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలుగా మా ప్రయాణం లో నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన నా కుటుంబ సభ్యులకు, ఉద్యోగ సహచరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ప్రతి జిల్లా కేంద్రంలో మార్ట్ విస్తరిస్తామని, కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తామని జగన్ మోహన్ రావు అన్నారు.

ఈ సహకారం ఎప్పటికి కోరుతూ మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు అండగా ఉండాలని విజేత సూపర్ మార్కెట్ చైర్మన్ కోరారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురకొండ సందీప్ చౌదరి, రాజ్యలక్ష్మి,మార్కెటింగ్ డైరెక్టర్ సిధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చారిత్రక రికార్డు చిత్రపటానికి పాలాభిషేకం ప్రత్యేకపూజలు





నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: దేశ ప్రధాని నరేంద్రమోదీ సుదీర్ఘకాలంగా పాలన సాగిస్తున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత మోదీ చిత్ర పటంకు పాలాభిషేకం చేశారు. అనంతరం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు ఫాగ్ని సుధాకర్ మాట్లాడారు. దేశానికి నిరంతరంగా సేవలు అందించిన నాయకుడు గా మోదీ చారిత్రక రికార్డు ను సాధించారని పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా, దేశ ప్రధాన మంత్రి గా విరామం లేకుండా పాలన సాగించారని పేర్కొన్నారు. మూడో సారి పీఎం గా బాధ్యతలు చేపట్టి ని అరుదైన రికార్డు ను సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, అధికార ప్రతినిధి సురేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పురాణం దివాకర్, పుట్ట సత్యనారాయణ, కట్టా అప్పారావు, ఎలిగేటి వెంకటేష్, నరసింహారావు, "దేశబోయిన వేణు, కృష్ణారావు, జోగుపర్తి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో మానవత్వం చాటుకున్న ఉల్లిగడ్డల ఉమారాణి బసవరాజ్ దంపతులు!



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట స్థానిక పాత కేరి ప్రాంతానికి చెందిన నిరతి అమూర్తమ్మ కుమార్తె వివాహం ఈనెల 19వ తేదీన జరగనుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ పేద కుటుంబానికి అండగా నిలవాలనే సత్సంకల్పంతో.. ఉల్లిగడ్డల ఉమారాణి బసవరాజ్ దంపతులు ముందుకు వచ్చారు. వివాహ మహోత్సవానికి అత్యంత ప్రధానమైన పుస్తె మరియు మెట్టెలను వారు స్వయంగా ఆ కుటుంబానికి అందజేశారు.కళ్యాణ ఘడియలు దగ్గరపడుతున్న వేళ.. తమకు ఊరటనిస్తూ ఈ కానుకను అందించిన బసవరాజ్ దంపతులకు నిరతి అమూర్తమ్మ కుటుంబ సభ్యులు మరియు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో పేదవారిని ఆదుకునే ఇలాంటి సేవా గుణం అందరికీ ఆదర్శనీయమని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నరసింహ గౌడ్, ఎర్ర వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

: నూతి సత్యనారాయణ



గౌడ్ ఖమ్మం, నేటి శుభోదయ ::ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతానికి నిరంతరం కృషి చేయాలి అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సర్ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో శిక్షణ తరగతులు నిర్వహించుట గురించి, బూత్, గ్రామ, మండల,పట్టణ కమిటీలను ఈనెల 30 వ తేదీ లోగా పూర్తి చేయాలని మండల,పట్టణ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు . జిల్లాలోని వివిధ మండలాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఇంచార్జిలుగా నియమించటం జరిగినది, సంబంధిత ఇంచార్జిలు వారికి కేటాయించిన మండలాలలో పర్యటించి సంబంధిత నియోజకవర్గ శాసనసభ సభ్యుల ఆమోదంతో కమిటీలు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ఈనెల 15 న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానం చేశారు. కావున పార్టీ శ్రేణులు అందరు ఆయా సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం,పులిపాటి వెంకయ్య, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, పుప్పాలయ వీరభద్రం, జిల్లా ఆర్ టి ఐ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైరా ఆత్మకమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

– పిల్లలను సర్కారు బడిలోనే చేర్పించాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 10:నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామం లో మన ఊరి ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలన్నా, మన పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం మన అందరి బాధ్యత అని గ్రామస్తులు ముక్తకంఠంతో చాటారు. ఈ మేరకు ఈరోజు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు తల్లిదండ్రులతో కలిసి గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.?ఈ సమావేశంలో గ్రామంలోని పిల్లలందరినీ ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా, స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమం లో కొండాపూర్ గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్. ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్. గ్రామ జుఎషి ఆకుక జగన్.సామెల్. గ్రామ పెద్దలు.ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని .ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులతో కలిసి తీర్మానించారు.

# ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత

**పూడికతీత చేపట్టి నిజాంసాగర్,శ్రీరాంసాగర్ నీటి నిలువ సామర్థ్యం పెంచుతాం. కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు . మేడిగడ్డ పునరుద్ధరణకు కృషి. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి. జాకోరా,చందూర్ ఎత్తిపోతల పథకాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు క్షేత్రస్థాయిలోపరిశీలన**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :ఉత్తర తెలంగాణ జిల్లాలలోని సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రిజర్వాయర్ కు సంబంధించిన వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.106 కోట్ల రూపాయల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జాకోరా,చందూర్ ఎత్తిపోతల పథకాలను అట్టహాసంగా ప్రారంభించారు.హెలికాప్టర్ లో సిద్దాపూర్ చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్,నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి,కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర,నిజామాబాద్ అదనపు డీసీపీ శుభం నగ్రాలే,డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తదితరులు హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జాకోరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి,పౌర సరఫరాలకు ఎనలేని ప్రాముఖ్యత ఇస్తోందని గుర్తు చేశారు.భూసేకరణ,అటవీ అనుమతులు,ఆర్ అండ్ ఆర్ తదితర వాటి కోసం ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయిస్తుందని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఇందులో భాగంగానే లోయర్ మానేరు,మిడ్ మానేరు డ్యామ్ లు,కడెం ప్రాజెక్టులలో నీటి నిల్వ సామర్థ్యం పెంపొందించేందుకు పూడికతీత చేపడుతున్నామని తెలిపారు.అదే తరహాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్,ఉత్తర తెలంగాణ జిల్లాలకు అత్యంత కీలకమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో కూడా పూడికతీత చేపట్టి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంపొందిస్తామని ప్రకటించారు.కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి లోపభూయిష్ట నిర్మాణం,డిజైన్ల వల్ల కొన్నాళ్ళకే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆక్షేపించారు.రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ,సుందిల్ల,అన్నారం బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని,అయినప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టారు.గత ప్రభుత్వ హయాంలో కట్టిన మేడిగడ్డ బ్యారేజి కొన్ని రోజులకే కూలిపోవడం జరిగిందని,కానీ నిజాం నవాబు నిర్మించిన నిజాంసాగర్,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిన శ్రీరాంసాగర్,నాగార్జున సాగర్,జూరాల ప్రాజెక్టులు మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఎంతో గట్టిగా నిలబడి ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు.కాగా సిద్దాపూర్ రిజర్వాయర్ పనుల పూర్తి కోసం సవరించిన ప్రతిపాదనల మేరకు అవసరమైన నిధులను తప్పక కేటాయిస్తామని హామీ ఇచ్చారు.రైతాంగ ప్రయోజనాలు కాపాడడమే పరమావధిగా తమ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు.దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ ఏడాది ఖరీఫ్,రబీ సీజన్లు కలుపుకుని 295 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు.అందులో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా 145 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని,48గంటల లోపే రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తూ రూ.35 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సైతం రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు.నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలోని 5లక్షల కుటుంబాలలోని 3.25 కోట్ల మందికి ఒక్కొక్కరికి ప్రతీ నెల ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారు,స్థానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటగా తన నియోజకవర్గంలో జాకోరా,చందూర్ ఎత్తిపోతల పోతకాలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో బాన్సువాడ నియోజకవర్గ రైతులు పంటలు సాగు చేస్తూ,అధిక దిగుబడులు సాధిస్తున్నారని అన్నారు.మొత్తం లక్షా 48 వేల ఎకరాలలో పంటలు పండిస్తున్నారని,95వేల ఎకరాల ఆయకట్టుకు నిజాంసాగర్ నీరు సమకూరుతోందని తెలిపారు.30 వేల ఎకరాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు జలాలు అందిస్తున్నామని,నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో లేని మిగతా భూములకు కూడా సాగు జలాలు అందించాలనే కృత నిశ్చయంతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామని అన్నారు.ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలో సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సిద్దాపూర్ రిజర్వాయర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు,ఇంజినీర్ ఇన్ చీఫ్ శ్రీనివాస్, సీ.ఈ శ్రీదేవి,బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రశాంత్, సర్పంచ్ సాయిలు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలో అమ్మ వెంచర్లోని ఎస్ఆర్కే కన్వెన్షన్ నందు నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శిక్షణ శిబిరం శిక్షకులు మహేష్ కొనగల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ నుండి బూత్ లెవెల్ ఏజెంట్గా నియమించిన ప్రతి ఒక్కరు ఈనెల 25వ తేదీ నుండి జరిగే ప్రత్యేక ఓటరు సవరణ సర్వేలో ప్రత్యేక దృష్టి పెట్టి నెల రోజులపాటు ఎక్కడ అవకతవకలు జరగకుండా చూసుకోవాలని,ఎందుకంటే బిజెపి ప్రభుత్వం ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లు ఉంటాయో సెక్యులర్ ఓట్లు ఉంటాయో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని,కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని,ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కూడా సర్వే నిర్వహించి బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించిందని దాదాపు 90 లక్షల ఓట్లను తొలగించిందని అందుకే అక్కడ బిజెపి అధికారంలోకి రావడం జరిగిందని,అదేవిధంగా తమిళనాడు బీహార్ రాష్ట్రాలలో కూడా ఓట్లు తొలగించిందని,ఇప్పుడు బిజెపి తెలంగాణపై దృష్టి పెట్టిందని మళ్లీ వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని గమనించి తెలంగాణలో కూడా కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించడానికి బిజెపి ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు.కావున ప్రతి ఒక్క బిఎల్ఎ తమ బూత్ లలో ఓట్లు అవకతవకలు జరగకుండా చూడాలని సర్వేలో భాగంగా ప్రతి బిఎల్ఓ ప్రతి ఇంటికి మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని,కానీ వారు ఒకసారి సందర్శించి ఇంట్లో లేరు అని సాకుతో ఓటర్లు తొలగించే ప్రయత్నం చేస్తారని,కానీ మీరు బిఎల్ఓ వెంటనే ఉంటూ అన్ని గమనించాలని,సందర్శించిన ప్రతి ఇంటికి ప్రతి ఓటరుకు ఏన్యుమరేషన్ ఫామ్ నింపాల్సి ఉంటుందని,దానికి మీరు రసీదు తీసుకోవాలని ఎవరి పేరు అయినా 2002 జాబితా ప్రకారం ఓటర్ లిస్టులో లేకుంటే ఫామ్ 6 ద్వారా వారిని అందులో జత చేయాలని,ఒకవేళ ఎవరైనా చనిపోతే డూప్లికేట్ ఉంటే ఫార్మ్ 7 ద్వారా అందులో నుంచి తొలగించాలా చేయాలని,ఏదైనా ఇంటి నెంబర్ గానీ ఇంటిపేరు గాని మార్పు ఉంటే ఫార్మ్ 8 ద్వారా సవరణ చేయాలని ఆయన తెలిపారు.సర్వేలో బిఎల్ఏ పాత్ర కీలకమైనదని మీరు అశ్రద్ధగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం,మీ కార్పొరేటర్,మీ ఎమ్మెల్యే ఓడిపోయే అవకాశాలు ఉంటాయని,కావున ప్రతి బిఎల్ఏ తమకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో చేయాలని మహేష్ అన్నారు.ఈ సందర్భంగా బిఎల్ఎ లకు సర్వేలో చేయాల్సిన పనుల గురించి,సర్వే ఏవిధంగా కొనసాగుతుందో అని దానిపై పూర్తిగా వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,మేయర్ ఉమారాణి,రాష్ట్ర రైతు కమిషన్ మెంబెర్ గడుగు గంగాధర్,రాష్ట్ర కళ్ళు గీతా కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, నూడా చైర్మన్ కేశ వేణు,రాష్ట్ర మహిళా సంక్షేమ చైర్మన్ కవిత రెడ్డి,సీనియర్ నాయకులు రత్నాకర్, జావీద్ అక్రమ్, ఏఐసీసీ కో ఆర్డినేటర్ గన్ రాజ్,మాజీ టీపీకోకార్యదర్శి సుమన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, డిసిసి కార్పొరేషన్ కోశాధికారి శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు అంతరెడ్డి విజపాల్ రెడ్డి, సలీం, కో ఆప్షన్ మెంబెర్ నరేంద్ర సింగ్, కార్పొరేటర్లు మనోహర్, ప్రవీణ్ యాదవ్, నరేందర్, అన్వార్, ఎర్రం గంగాధర్, డివిజన్ ఇంచార్జ్ లు,కార్యవర్గ సభ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.





## ఇందల్వాయి మండల బీజేపీ ఇన్‌ఛార్జిగా జల్లెల శ్రీనివాస్ నియామకం



(నిజామాబాద్ రూరల్ నేటి శుభోదయ ప్రతినిధి )ఇందల్వాయి, జూన్ 10: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇందల్వాయి మండల పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా సీనియర్ నాయకులు శ్రీ జల్లెల శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం మండల అధ్యక్షులుగా ఉన్న శ్రీ లోలం సత్యనారాయణ వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశీ పర్యటనకు వెళ్లిన నేపథ్యంలో ఈ తాత్కాలిక మార్పు జరిగింది.సత్యనారాయణ గారు విదేశాల్లో ఉండే కాలంలో.. పార్టీ రోజువారీ కార్యక్రమాలు, సంస్థాగత వ్యవహారాలు నిరంతరాయంగా కొనసాగేందుకు, అలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా సీనియర్ నాయకులు జల్లెల శ్రీనివాస్ గారికి ఈ బాధ్యతలను అప్పగించారు.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ అధిష్టానం ఒక ప్రకటనలో తెలిపింది. నేటి నుంచే ఆయన పూర్తి స్థాయిలో మండల పార్టీ బాధ్యతలను స్వీకరించి, పర్యవేక్షించనున్నారు. ఈ నియామక పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి అందజేశారు జల్లెల శ్రీనివాస్ గారి నియామకం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతానని ఈ సందర్భంగా నూతన ఇన్‌ఛార్జి శ్రీనివాస్ పేర్కొన్నారు



## తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నేతల ఘన సత్కారంశామీర్



పేట, జూన్ 10: షామీర్‌పేట్ మండల తహసీల్దార్ (ఎంఆర్‌ఓ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్రీనివాస్‌ను మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సిహెచ్ శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజా సమస్యల పరిష్కారం మరింత సులభమవుతుందని పేర్కొన్నారు. మండల అభివృద్ధి కోసం అందరి సహకారం అవసరమని ఆయన అన్నారు.అనంతరం తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రసిద్ధ కట్ట మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ భూమిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తహసీల్దార్‌తో పాటు హాజరైన నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పి. బాలేష్, శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వై. శంకర్ గౌడ్, కట్ట మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్ ఎం. మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డి. సాయిబాబా, మాజీ ఉప సర్పంచ్ డి. రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, ఎన్. హరిగోపాల్, ఆర్. శ్రీనివాస్ యాదవ్, ఎస్. ఆనంద్, సి. దుర్గయ్య, వి. నర్సింహారెడ్డి, విష్ణు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. రమేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం మన అందరి బాధ్యత అని గ్రామస్తులు ముక్తకంఠంతో చాటారు. ఈ మేరకు ఈరోజు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు తల్లిదండ్రులతో కలిసి గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామంలోని పిల్లలందరినీ ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా, స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమం లో కొండాపూర్ గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్. ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్. గ్రామ ఆకుక జగన్.సామెల్. గ్రామ పెద్దలు.ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని .ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులతో కలిసి తీర్మానించారు.



## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం: తహసీల్దార్ శ్రీనివాస్



శామీర్ పేట, జూన్ 10:షామీర్‌పేట్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను స్థానిక బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షామీర్‌పేట్ జెడ్పీటీసీ అనిత లాలయ్య, సీనియర్ నాయకుడు వంగ వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు.అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరి సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నాయకులు తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.10ఎస్ ఎమ్ పి టి 1 నూతన తాసిల్దార్ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు చెప్తున్నా శామీర్ పేట జెడ్ పి టి సి అనిత లాలయ్య తదితరులు

## బిఎల్ఓలకు మ్యాపింగ్ అవగాహన రంగారెడ్డి జిల్లా సార్ కన్వీనర్ మల్లారెడ్డి.



రాజేంద్ర నగర్,జూన్ 10(నేటి శుభోదయ):బిఎల్ ను కేటాయించిన బూతులలో కొంతమంది బిఎల్ఓలు సరిగా పనిచేయడం లేదని బిఎల్ఏ-2 చెప్పడం జరుగుతుంది.కాబట్టి వారిని తక్షమే బిఎల్ ఓ నుంచి తొలగించి కొత్త వాళ్ళని నియమించాలని కోరడం జరిగింది.కొంతమంది బిఎల్ ఓకు మ్యాపింగ్ అవగాహన,ఎలా చేయాలో కూడా తెలియడం లేదు.సార్ కార్యక్రమం చాలా పెద్ద మా యజ్ఞం కాబట్టి బిఎల్ ఓ చాలా ముఖ్యమైన భూమిక పూజిస్తారు కాబట్టి అవగాహన,చదువుకున్న వారిని నియమించాలని అర్ డిఓ శ్రీధర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సార్ కన్వీనర్ మల్లారెడ్డి,అసెంబ్లీ సార్ కన్వీనర్ మల్లేష్ యాదవ్,బీజేపీ ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్,హరి కిషన్ జి,బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్,మల్లేష్ చారి పాల్గొన్నారు.

## నర్కుడ గ్రామపంచాయతీ గ్రామసభలో 99 రోజుల ప్రణాళికలకు పరిష్కారం:సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.




రాజేంద్రనగర్,జూన్10(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికలో గ్రామంలో అనేక సమస్యలకు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.బుధవారం నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది.వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తడి చెత్త,పొడి చెత్త,శానిటరీ చెత్త,ప్రత్యేక హానికర చెత్తను వేర్వేరుగా సేకరించడం,వాటి నిర్వహణలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.గ్రామ అభివృద్ధి,పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.99 రోజుల ప్రణాళికను విజయవంతం చేసి నర్కుడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్ని,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం ఉప సర్పంచ్ నీరటి మహేష్,వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,చౌట రాజు,తొంట జంగమ్మ,కనకమామిడి విష్ణు,కుంచ లత కుమార్ గౌడ్,బుర్కుంట నాగరాజు,పులిమామిడి శాలిని శ్రీకాంత్ గౌడ్,పర్వతం వినోద్,లింగం సంధ్య నవీన్,గూడెపు నీరజ లక్ష్మణ్,కర్రె అఖిల--గణేష్ పాల్గొన్నారు.అలాగే మహిళా సంఘాల నాయకులు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,గ్రామ నాయకులు తొంట అశోక్,రక్షిత్ గౌడ్,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి త్రివేణి విద్యార్థుల నగదు వితరణ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా త్రివేణి పాఠశాలల విద్యార్థులు సేకరించిన సహాయ నిధి నుంచి 1,01,116 రూపాయల నిధిని బుధవారం డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బసవతారకం హాస్పిటల్ చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి అందించి, శాలువా తో సత్కరించారు. త్రివేణి పాఠశాల ల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, బసవతారకం హాస్పిటల్స్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ ని వారి జన్మదినం సందర్భంగా కలిసి పిల్లలు సేకరించిన నిధి నుంచి 1,01,116 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి సంస్థలు మానవత్వం మనిషి తత్వం అనే నినాదంతో అనేక ఛారిటీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి అని తెలియజేశారు. కరోనా సమయంలో గానీ, మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా కాని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్ల వితరణలో గాని, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో నిధిని సేకరించి ప్రతి సంవత్సరం గవర్నర్ సహాయనిధికి అందజేయడం జరుగుతుంది. ఇలా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా త్రివేణి విద్యాసంస్థలు, త్రివేణి విద్యార్థులు ఛారిటీ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటారని డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు బాలకృష్ణ మాట్లాడుతూ త్రివేణి పిల్లల సహాయ, సేవా నిరతిని కొనియాడుతూ పిల్లలు యువతరానికి నాయకులు నవతరానికి వారధులు,భావితరానికి భారత దేశ మహాశక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలకు సంబంధించిన సి ఓ అడ్మిన్ అప్పారావు,సి ఆర్ ఓ లు వెంకట్రావు, సాయి నరసింహారావు, సుబ్బారావు,సెంట్రల్ ఎకౌంట్స్ ఆఫీసర్ చెంచా రావు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి.. ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో కమిషనర్ సుమతి కీలక ఆదేశాలు ఐదు ప్రధాన ప్రమాద ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు





నేరెడ్ మెట్,మల్కాజిగిరి కమిషనరేట్ , జూన్ 10 (ప్రభాతవార్త ): రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని, గుర్తించిన బ్లాక్ స్పాట్లలో తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" నాలుగో దశ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను బుధవారం కమిషనరేట్ పరిధిలోని ప్రధాన ప్రమాద ప్రాంతాల్లో నిర్వహించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల్లో భద్రతా అవగాహన పెంపు లక్ష్యంగా డీసీపీ స్థాయి అధికారులు వివిధ శాఖల ప్రతినిధులతో కలిసి ఐదు కీలక బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కుంట్లూర్ టీ-జంక్షన్, కొత్తగూడెం యూ-టర్న్, బోయిన్‌పల్లి జంక్షన్, ఉప్పల్ ఎక్స్‌రోడ్స్, రాథిఫైల్ బస్ స్టాండ్ సిగ్నల్ ప్రాంతాల్లో ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలు, ట్రాఫిక్ క్రమశిక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

### 1,466 ప్రమాదాలు.. 143 మంది మృతి

కమిషనరేట్ పరిధిలోని 401.8 కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్‌లో ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు 1,466 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వీటిలో 134 ప్రాణాంతక ప్రమాదాలు చోటుచేసుకోగా 143 మంది ప్రాణాలు కోల్పోయారు. గత సంవత్సరాలతో పోలిస్తే ప్రమాద మరణాల్లో కొంత తగ్గుదల నమోదైనప్పటికీ పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని అధికారులు పేర్కొన్నారు.సమీక్షలో మొత్తం 43 బ్లాక్ స్పాట్లు, 20 హాట్ స్పాట్లు గుర్తించగా, వీటిపై తక్షణ జోక్యం అవసరమని నిర్ణయించారు. 2025లో గుర్తించిన 50 బ్లాక్ స్పాట్ల పరిధిలోనే 342 ప్రాణాంతక, తీవ్ర గాయాల ప్రమాదాలు జరిగి 232 మంది మృతిచెందినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### ఎన్‌హెచ్-65 అత్యంత ప్రమాదకర మార్గం

విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కమిషనరేట్ పరిధిలో అత్యంత ప్రమాదకర రహదారిగా గుర్తించబడింది. ఈ ఏడాది మే నెల వరకు ఈ మార్గంలోనే 259 ప్రమాదాలు సంభవించగా, 17 మంది మృతి చెందారు. ప్రమాదాల నివారణ కోసం రహదారి ఇంజినీరింగ్ మార్పులు, హెచ్చరిక బోర్డులు, ప్రత్యేక పార్కింగ్ జోన్లు, హైవే పెట్రోలింగ్ బలోపేతం, ట్రాఫిక్ అమలు చర్యలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించారు.

### గోల్డెన్ అవర్‌లో సహకరించండి

ప్రమాద బాధితులకు తొలి గంటలో అందించే సహాయం ప్రాణాలను కాపాడగలదని కమిషనర్ సుమతి పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం మానుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు.

### బాధితులకు ఆర్థిక సహాయం

రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్లకు 'రాహ్-వీర్' పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే పీఎం రాహత్ పథకం ద్వారా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యసేవలు లభిస్తాయని వెల్లడించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ప్రజల్లో పెరుగుతున్న అవగాహన

'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు నాలుగు దశల్లో 1,992 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, దాదాపు 95 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాద మరణాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సుమతి స్పష్టం చేశారు.ఈ కథనం సిటీ మెయిన్ పేజీ స్థాయిలో క్రైమ్/సిటీ బీట్ శైలిలో రూపొందించబడింది.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి గడువు ప్రకటించాలి

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ. తెలంగాణకు కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం వినియోగించుకోవడం లేదన్న డీకే అరుణ. ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని సూచన. కొందుర్గ్ పీహెచ్‌సీలో వైద్యుల కొరతపై ఆందోళన. హామీలు అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని డీకే అరుణ హెచ్చరిక. షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభం – లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పరిశీలన చేసిన ఎంపీ డీకే అరుణ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10 :షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 4,399 రోజుల పాటు ప్రధానిగా సేవలందించి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానానికి తీసుకువచ్చారని అన్నారు. మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనధన్ ఖాతాలు, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రైతులకు పీఎం కిసాన్, కోవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సినేషన్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక భాగమని పేర్కొన్న డీకే అరుణ, 2013లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు అవసరమైన జీవోలను జారీ చేయించినట్లు గుర్తు చేశారు. పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసలు రూపురేఖలను మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పెండింగ్ ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ రాజకీయ నినాదంగా మార్చిందని, రాష్ట్ర విభజన సమయంలోనే జాతీయ హోదా ఎందుకు సాధించలేకపోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించిన ఆమె, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావలసిన నిధులను నిష్పక్షపాతంగా విడుదల చేస్తోందని, వాటిని సమర్థంగా వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో స్వల్ప వర్షానికే రహదారులు జలమయం అవుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయని పేర్కొన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో రహదారులు, రైల్వే స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ తదితర పెండింగ్ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొందుర్గ్ మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ప్రజల్లో ఆందోళన ఉందని, ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు.అలాగే కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, జిల్లా వైద్యాధికారులు వెంటనే అవసరమైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీకే అరుణ కోరారు..



# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో డంపింగ్ యార్డ్‌పై ప్రజా విజయం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి జేఏసీ ప్రత్యేక కృతజ్ఞతలు.సహకరించిన అన్ని పార్టీలకు, ప్రజలకు జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ కృతజ్ఞతలు!



కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న భయాందోళనలకు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు. ప్రజల పక్షాన నిలిచిన ఆయన చొరవతో కొత్తూరు మండలంలో డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే నిఖార్సయిన నిజం తేలడంతో ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.?ఈ ప్రజా విజయం మరియు ఎమ్మెల్యే చారిత్రాత్మక హామీ నేపథ్యంలో, డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటాన్ని నడిపించిన జేఏసీ (జీూజ) కమిటీ అధ్యక్షులు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాద ప్రకటన విడుదల చేశారు.

### జేఏసీ కమిటీ అధ్యక్షులు అంబాటి ప్రభాకర్ రెడ్డి కొత్తూర్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10 :పేద ప్రజలు తమ భూములు ఇచ్చింది ఉపాధి కోసం కానీ, పర్యావరణాన్ని నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ఘంటాపథంగా తేల్చి చెప్పారు. స్వయంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారిని కలిసి సిద్ధాపూర్‌లో ఎకో టౌన్ పేరిట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని స్పష్టమైన వినతిని అందించారు. అంతటితో ఆగకుండా, ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, అక్కడ అలాంటిది ఏమీ లేదని ముఖ్యమంత్రి సైతం స్పష్టం చేశారు. బుధవారం కొత్తూరు మండలంలోని ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు... "డంపింగ్ యార్డ్ అనేది కేవలం అపోహేనని, సిద్ధాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్‌కు ఛాన్స్ లేదని, తాను ఎల్లప్పుడూ జనం పక్షానే ఉంటానని" గట్టి భరోసా ఇచ్చారు. ఈ చల్లని నిజంతో కొత్తూరు గుండెల్లో రేగిన డంప్ మంటను ఆర్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి జేఏసీ తరఫున, కొత్తూరు ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంబటి ప్రభాకర్ పేర్కొన్నారు.

### ఏకతాటిపైకి వచ్చి పోరాడిన అన్ని పార్టీలు, ప్రజలకు అభినందనలు

గత కొన్ని రోజులుగా సిద్ధాపూర్, కొత్తూరు పరిసర ప్రాంతాల మనుగడ కోసం సాగిన ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను పక్కన పెట్టి, ప్రజల పక్షాన ఏకమవడం నిన్న మొన్నటి వరకు ఒక పెద్ద జేఏసీ కమిటీ ని ఏర్పాటు చేసి, అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా నాయకులంతా ఏకమై జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాన్ని నిర్వహించారు.

### జేఏసీ కమిటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ ప్రకటన

"సిద్ధాపూర్ పర్యావరణాన్ని, మన జీవితాలను కాపాడుకోవడానికి గళమెత్తిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ పోరాటంలో జేఏసీకి అండగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, యువతకు, ముఖ్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయక రోడ్లపైకి వచ్చిన సిద్ధాపూర్, కొత్తూరు మండల ప్రజలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మన నాయకుడు ఎమ్మెల్యే శంకర్ గారు ఇచ్చిన మాటతో ప్రజల్లో ఆనందోత్సవాలు నిండాయి."ఎమ్మెల్యే స్పష్టతతో ఇక సిద్ధాపూర్‌కు ఎలాంటి డోకా లేదు.. చెత్తా-చెదారం చేరే ప్రసక్తే లేదు.. కొత్తూరు మండలం ప్రగతి బాటలో ముందుండడం ఖాయం అని జేఏసీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.



# కొత్తూరులో ముదిరాజ్ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తా.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.కొత్తూరు రూ.35 లక్షలతో ముదిరాజ్ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యేకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మాజీ తాజా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జూన్ 10 :ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కోత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా హాస్టల్ సమీపంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ.35 లక్షలతో ముదిరాజ్ భవనానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తాజా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముదిరాజ్ సోదరుల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ అనిత,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు,నందిగామ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, సర్పంచులు గబ్రు చౌహన్,ఎర్రోళ్ల జగన్,బోకుల శ్రీరాములు,తాజా మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్, కమ్మరి జనార్దన్ చారి,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,జగన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి,చింత సాయి తేజశ్వర్, ముదిరాజ్ సంఘం టౌన్ ప్రెసిడెంట్ వీరమోని శివ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం కమిటీ అధ్యక్షుడు మాసుల అంజయ్య ముదిరాజ్,మత్స్యకారుల సంఘం కమిటీ గిరి,ముదిరాజ్ సంఘం నాయకులు వీరమోని సత్యనారాయణ,వీరమోని వెంకటయ్య,మాసుల లక్ష్మయ్య,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,జనార్దన్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్,ఇప్పల బాలు ముదిరాజ్,మాసుల వెంకటయ్య,ఇప్పల రమేష్ ముదిరాజ్,వీరమోని సిద్దు,మాసుల సురేందర్,ఇప్పల సురేందర్,వీరమోని మల్లేష్,వీరమోని రామకృష్ణ,వీరమోని నరసింహ, వీరమోని కుమార్,మాసుల శంకర్,మాసుల రాజు,ఇప్పల వెంకటేష్,విజయ్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్కులర్ జారీ

**సర్కులర్లు జారీ పట్ల జిల్లా విద్యాశాఖ ఇంటర్ విద్యాశాఖ అధికారులకు జర్నలిస్టుల కృతజ్ఞతలు**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. రవిబాబు లు సర్కులర్ ను జారీ చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లతో కూడిన జర్నలిస్టు బృందం ఈనెల ఐదవ తేదీన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే. టిజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ బృందం చేసిన విజ్ఞప్తి మేరకు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా అధికారులు స్పందించి బుధవారం జర్నలిస్టు ప్రతినిధులకు సర్కులర్లను అందజేశారు. టీయూడబ్ల్యూజే ( టి జే ఎఫ్) జిల్లా కమిటీ జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ అధికారులు సర్కులర్లు జారీ చేయటం పట్ల జర్నలిస్టు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్రో ఈవినింగ్ ఎస్ .వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్ , పానకాలరావు, కమిటీ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, రోజా, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ పెడ్ మాకే నామ్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పి.అశోక్ చేతుల మీదుగా ఏక్ పెడ్ మాకేనామ్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.విద్యార్థులు తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సెల్ఫీ తీసుకొని సర్టిఫికెట్ను పొందే విధంగా ప్రోత్సహించవలెనని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తెలియపరిచారు.విద్యార్థులలో పర్యావరణ స్పృహ,మొక్కల సంరక్షణ,వనరులను సంరక్షించడం ప్రధాన అంశంగా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని రక్షించుకోవాలనే స్పృహను కలిగి ఉండే విధంగా రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా నేషనల్ గ్రీన్ కాప్స్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కే.గంగా కిషన్,ఎన్సిఎస్సి కోఆర్డినేటర్ గోవర్ధన్,రాష్ట్ర ప్రాజెక్టు అధికారి ఎన్జిసి విద్యాసాగర్,బాలకృష్ణ,జీవన్,మురళి,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం చేసిన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, తీగాపూర్ సర్పంచ్ జయప్రదజగన్ మోహన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో సొంత నిధులతో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసి సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షాద్ నగర్ నియోజకవర్గంలో సొంత నిధులతో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో తీగాపూర్ లో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి,మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షిదశరథ్ నాయక్,కొత్తూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్,సోమ్లా నాయక్,జె శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలి

**నిందితుడు గౌస్ ను ఉరితీయాలనీ కోరుతూ**

**రజక సంఘాలు, బీసీ, బీజేపీ సంఘాల ఆధ్వర్యంలో బారీ ర్యాలీ, రాస్తారోకో**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో ఇటీవల లైంగిక దాడి, హత్యాయత్నానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, నిందితుడు గౌస్ ను ఉరితీయాలని కోరుతూ బుధవారం రజక సంఘాలు, బహుజన సంఘాలు, బీసీ సంఘాలు, బీజేపీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. తొలుత పెవిలియన్ గ్రౌండ్ గెస్ట్ హౌస్ వద్ద నుండి జెడ్పి వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్, మయూరి సెంటర్ ల వద్ద రాస్తారోకో నిర్వహించారు. నిందితుడు గౌస్ కి ఉరి శిక్ష విధించాలని, మైనర్ బాలిక కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, పెద్ద ఎత్తున నినాదలు ఇచ్చారు. బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో



రజక సంఘం నాయకులు జక్కుల వెంకటరమణ, రేగళ్ల సీతారాములు, కొత్తకొండ్ల శ్రీలక్ష్మి, బీసీ సంఘం నాయకులు ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం, కత్తి నెహ్రు గౌడ్, తెనాలి వీరబాబు, రేగళ్ల కొండలు, పేరెల్లి విజయ్ కుమార్, కొలిపాక వెంకట్, అపార్ట్మెంట్స్ వాచ్మెన్ల సంఘం నాయకులు ఏడవల్లి హరిప్రసాద్, బిజెపి నాయకులు గోనేల శివ, బోనగిరి ఉపేందర్, పగిళ్లపల్లి రాజు, తుపాకుల మధు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల పోలీసు స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారెక్ పరిశీలన.ప్రతి రికార్డును సిసిటిఎన్ఎస్ నందు అప్డేట్ చేయాలి. పోలీసు స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి : గుమ్మడిదల పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి రికార్డ్ ను సిసిటిఎన్ఎస్ నందు అప్లోడ్ చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్హెచ్ఓ కు సూచించడం జరిగింది. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. పోలీసు స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ తనిఖీలో పటాన్చెర్వు డిఎస్పీ ప్రభాకర్, జిన్నారం సిఐ రమణ రెడ్డి, గుమ్మడిదల ఎస్హెచ్వో లక్ష్మీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలపండి

**ఎం డి జమాల్ ఖాన్**




చింతూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని ప్రజలకు చెందేటట్లు చూడాలని, ఏ కార్యక్రమాలు చేపట్టింది ప్రజలకు తెలియజేయాలని చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు యం. డి.జమాల్ ఖాన్ నాయకులను, కార్యకర్తలకు సూచించారు. నిమ్మలగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించే ఈ మండల స్థాయి సమావేశంలో మండలంలోని పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయడం పార్టీ శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు.ఓటర్ నమోదు కార్యక్రమం, డూప్లికేట్ ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, 2002 ఓటర్ జాబితాను ప్రస్తుత ఓటర్ జాబితాతో అనుసంధానం చేయడం, ఓటర్ల ఫోటో అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బూత్ ఇన్చార్జీలకు దిశానిర్దేశం చేశారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహిస్తూ, రానున్న కార్యక్రమాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నాయకత్వం పిలుపునిచ్చింది. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంస్థాగత బలోపేతం దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జహంగీర్,ఇల్లా చిన్నారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన కందికంటి జంగమ్మ ఆకస్మిక మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వేములనర్వ గ్రామ సర్పంచ్ పల్లెముని సువర్ణ నరసింహులు, డిప్యూటీ సర్పంచ్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్, చిర్ర శ్రీను, సరికొండ రమేష్, బోడ కృష్ణయ్య తదితరుల సమక్షంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# చీమనుపల్లిలో ఘనంగా 'పోచమ్మ' పండగ..

**నిజామాబాద్ రూరల్ సిరికొండ**



నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10:భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన గ్రామస్థులుసిరికొండ మండల పరిధిలోని చీమన్ పల్లి గ్రామంలో పోచమ్మ తల్లి పండగ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకల్లో గ్రామస్థులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గ్రామంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో ఊరేగింపు.. బోనాలతో తరలివచ్చిన మహిళలుపండగను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాంప్రదాయ డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ గ్రామ దేవత ఆలయం వైపు భక్తులు కోలాహలంగా తరలివెళ్లారు. గ్రామ రక్షణ కోసం, మొక్కుల నిమిత్తం గ్రామ పెద్దలు, యువకులు కలిసి పొట్టేళ్లను (గొర్రెలను) ప్రత్యేకంగా అలంకరించి డప్పుల మోతతో ఆలయ ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. మహిళలు సాంప్రదాయ చీరకట్టులో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన షేక్ గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలి

**ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్**



తిరుమలయపాలెం జూన్ 10 నేటి శుభోదయ:ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్లో మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, బాలికల భద్రతకు సవాలుగా మారుతున్న ఇటువంటి ఘటనలను సమాజం సహించబోదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోషులు ఎంతటి ప్రభావశీలులైనా, ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా చట్టం ముందు సమానమేనని, వారికి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వ్యక్తులను కఠినంగా శిక్షించడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు."ఆడబిడ్డపై దాడి ఒక కుటుంబంపై కాదు.. యావత్ సమాజంపై జరిగిన దాడి.""నేరస్థుడి హోదా కాదు, చేసిన నేరమే శిక్షకు ప్రమాణం కావాలి.""మహిళల భద్రతను కాపాడలేని సమాజం అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత కోల్పోతుంది.""రాజకీయాల ముసుగులో నేరాలకు పాల్పడే వారిని చట్టం ఉక్కుపాదంతో అణచివేయాలి.""బాలికలపై అఘాయిత్యాలు జరిగితే ప్రతి పౌరుడు స్పందించాలి.. మౌనం నేరస్థులకు బలం ఇస్తుంది.""మహిళ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.""దోషులకు వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలే బాధిత కుటుంబానికి నిజమైన న్యాయం."మహిళలు, బాలికలపై జరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా పోరాడాలని మందడి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, నిందితులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అర్హులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుంటే.. పోరాటం తథ్యం!

**జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి. హెల్త్ కార్డును ప్రకటించాలి. ఈ నెలాఖరులో జిల్లా యూనియన్ మహాసభ.టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీర్మానం**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా లో మిగిలిన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డిలో యూనియన్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సిద్ధన్న పాటిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆందోల్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూమయ్య రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యపై, హెల్త్ కార్డుల అంశంపై చర్చించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని తీర్మానించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా హెల్త్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల జారీలో చాలా ఆలస్యం అవుతుందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయినప్పటికీ తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ అహ్మద్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అనేకసార్లు విన్నవించడం జరిగిందని చెప్పారు.దీని ఫలితంగానే అనేక సవరణలు వచ్చాయని, దానివల్లనే చాలామందికి అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యాయని వివరించారు. మిగిలిన వారికి కూడా ఎలాంటి కొర్రీలు వేయకుండా తక్షణమే కార్డు మంజూరు చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. తమ సంఘానికి పోరాటం కొత్త కాదని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం గా టీయూడబ్ల్యూజే ఉన్నదని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమమే తమ సంఘం ధ్యేయమని ఆయన చెప్పారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.ఈ నెలాఖరులో జిల్లా మహాసభను నిర్వహిస్తామని, జిల్లా కమిటీని ఎన్నుకుంటామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ తెలిపారు. యూనియన్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ సూచించారు. ఇతర ముఖ్య నేతలు అక్రమ్ పటేల్, మసూద్ ఖాన్, శ్రీనాథ్, బాసిత్, అన్వర్ హుస్సేన్, హాజీ, మినాజ్, సిద్ధిక్, విష్ణు వర్ధన్, జోగిపేట భూమన్న, యాదగిరి, అబ్దుల్ మతిన్, విల్సన్, అంజయ్య ,సంగమేశ్ వెంకటేష్ గౌడ్ సిద్దు, రమేష్ గౌడ్, సత్తార్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పరామర్శించిన మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ ప్రేమ వాణి ఆరోగ్య పరిస్థితిని బుధవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్లాల్ పరామర్శించారు.ఆరోగ్యం బాగోలేక ఖమ్మంలోని ప్రశాంతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రేమ వాణిని గురించి వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.వైద్యులతో మాట్లాడి ప్రస్తుతం అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ప్రేమ వాణి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**బాధితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' డి-ఎడిక్షన్ సెంటర్ల వద్ద మొక్కలు నాటిన తెలంగాణ ఈగల్ ఫోర్స్ అడిషనల్ ఎస్పీ పి. కృష్ణమూర్తి.డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాలతో వినూత్న కార్యక్రమం**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10 :మాదకద్రవ్యాల రహిత తెలంగాణను నిర్మించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ సంయుక్తంగా అడుగులు వేస్తున్నాయి. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నెంబర్ వన్ రైసింగ్ డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, తెలంగాణ ఈగల్ ఫోర్స్ (జుశ్రీ౯వ ాూ౫ఱశీఅ +తీశీబజూ టశీతీ ఐతీబస్త్ర ూుఱష జుఅటశీతీషవవఎవత్) ఆధ్వర్యంలో ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈగల్ ఫోర్స్ అడిషనల్ ఎస్పీ పి. కృష్ణమూర్తి నేతృత్వంలో బుధవారం వివిధ డి-ఎడిక్షన్ (వ్యసన విముక్తి) సెంటర్ల వద్ద ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుతం డి-ఎడిక్షన్ సెంటర్లలో చికిత్స పొందుతున్న వారితో పాటు, ఇదివరకు విజయవంతంగా ట్రీట్మెంట్ పూర్తి చేసుకుని సాధారణ జీవితం గడుపుతున్న వారందరూ ఉత్సాహంగా పాల్గొని చెట్లను నాటారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఈగల్ ఫోర్స్ అంటే కేవలం డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, విక్రేతలను పట్టుకుని జైలుకు పంపడమే కాదని స్పష్టం చేశారు. డ్రగ్స్ మహమ్మారి బారిన పడి తమ జీవితాలను పాడుచేసుకుంటున్న బాధితులను రక్షించడం, వారిలో మానసిక మార్పు తీసుకురావడం కూడా ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.డ్రగ్స్ బారిన పడిన వారి జీవితాలను, వారి ఆరోగ్యాన్ని తిరిగి చక్కదిద్ది, సమాజంలో వారిని ఉన్నతమైన వ్యక్తులుగా నిలబెట్టాలనే సత్సంకల్పంతోనే తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇక్కడ నాటిన ప్రతి మొక్క ఒక కొత్త జీవితానికి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ప్రతీక అన్నారు.ఈగల్ ఫోర్స్ తీసుకున్న ఈ చొరవపై డి-ఎడిక్షన్ సెంటర్ల నిర్వాహకులు మరియు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. తమను కేవలం నేరస్థులుగా చూడకుండా, ఒక మంచి ఉద్దేశ్యంతో సమాజ సేవలో భాగస్వాములను చేయడం ద్వారా తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని బాధితులు పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ప్రజలందరూ, ముఖ్యంగా యువత సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## మృతి పట్ల సంతాపం తెలిపిన మనీషా లక్ష్మీ మదన్ లాల్

**ఖమ్మం, నేటి శుభోదయ : కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి**



గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి చిత్తలూరి వీరయ్య(48) బుధవారం ఉదయం, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి మోకాళ్ల బుచ్చి రాములు (50) మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీశా లక్ష్మి మృతుల స్వగ్రామాలకు చేరుకుని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, నాయకులు తాత వెంకన్న, లకావత్ రాము, జడల కళ్యాణ్, డొంకెనా రవీందర్, పల్లపాటి ఉపేందర్, రాజేష్, హరీష్, ఖలీల్ ఉల్లాఖాన్, రవీందర్ రెడ్డి, తాత ఉపేందర్ ఉన్నారు.

## సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ కు బ్రేక్ వేసిన షాద్నగర్ ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న చరిత్రాత్మక హామీ**

**జేపీసీ కమిటీకి,వివిధ పార్టీల నాయకులకు,పరిసర ప్రాంత ప్రజలకు ప్రత్యేక అభినందనలు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గారం శేఖర్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 10:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న చరిత్రాత్మక హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గారం శేఖర్ రెడ్డి అన్నారు. "కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత ఎకో టౌన్ (చెత్త డంపింగ్ యార్డ్) ఏర్పాటుపై గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజల్లో నెలకొన్న ఆందోళనలకు, భయాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో స్పష్టతనిస్తూ పూర్తి విరామం పలికారు.ప్రజల పక్షాన నిలబడి ఆయన తీసుకున్న ప్రత్యేక చొరవతో కొత్తూరు మండలంలో ఎలాంటి డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే నిజం తేలడంతో స్థానిక ప్రజలు, రైతాంగం హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.?ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు,?'పేద ప్రజలు తమ భూములను పరిశ్రమలు,ఉపాధి అవకాశాల కోసం ఇచ్చారు తప్ప, పర్యావరణాన్ని నాశనం చేసే చెత్త యార్డ్ కోసం కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘంటాపథంగా తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఆయన స్వయంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని కలిసి, సిద్దాపూర్ లో ఎకో టౌన్ పేరిట డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని స్పష్టమైన వినతిని అందించారు. అంతటితో ఆగకుండా,ఈ సమస్యను గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి,అక్కడ అలాంటి ఏర్పాటు ఏదీ లేదని ముఖ్యమంత్రి సైతం స్పష్టం చేశారు."డంపింగ్ యార్డ్ అనేది కేవలం కొన్ని అపోహల వల్ల ప్రచారంలోకి వచ్చింది, సిద్దాపూర్ ప్రాంతంలో ఎటువంటి డంప్ యార్డ్కు ఛాన్స్ లేదని, తాను ఎల్లప్పుడూ జనం పక్షానే ఉంటానని" గట్టి భరోసా ఇచ్చారు.ఈ చల్లని నిజంతో కొత్తూరు పరిసర ప్రాంతాల్లో రేగిన దండ మంటను ఆర్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి జేపీసీ,వివిధ పార్టీల నాయకులకు,పరిసర ప్రాంత ప్రజలకు,మండల ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గారం శేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలంగాణ బిడ్డ జనసేన ను ఆదరించండి

**: జనసేన నేత డాక్టర్ గడల శ్రీనివాసరావు**



హైదరాబాద్, నేటి శుభోదయ :తెలంగాణ బిడ్డ జనసేన ను ఆదరణ పుష్కలంగా ఉంటుంది అని తెలంగాణ రాష్ట్ర జన సేన నేత డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ గడ్డపై జనసేన పార్టీ పురుడు పోసుకుందని, తెలంగాణ బిడ్డగా ప్రజల ఆశీర్వాదాలు కోరుకుంటున్నారు అని అన్నారు. గిరిజన మారుమూల ప్రాంతం నుంచి వచ్చి మెడికల్ విద్యను అభ్యసించిన తాను ఎమ్మెల్యే, ఎంపీ పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, రాజకీయ జవాబుదారీతనం, ప్రజా కేంద్రీకృత పాలన నన్ను ఆకర్షించాయి. అందుకే నేను జనసేన పార్టీలో చేరాను అని ఆయన పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణమే జనసేన లక్ష్యం అని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ అవకాశాలు కల్పించడంతో పాటు, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చట్టసభల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కేలా కృషి చేయాలని పార్టీ భావిస్తోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గానికీ సమాన భాగస్వామ్యం ఉండాలని, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన రాజకీయ వ్యవస్థను నిర్మించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో జనసేన రాజకీయ వేదికను ఎంచుకున్నానని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా కోట్లాది మంది ప్రజలు దారిద్ర్య రేఖ దిగువన జీవించడం బాధాకరమన్నారు.ప్రభుత్వాలు ఉచిత విద్య, ఉచిత వైద్యం సమర్థంగా అందిస్తే కార్పొరేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు ఇంతగా విస్తరించే పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు.ఒక కుటుంబంలో అనారోగ్య ఘటన జరిగినా ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు అమలు కావడం లేదని, ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీల అమలుపై సమీక్ష చేసుకోవాలని సూచించారు. యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం జనసేన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరేలా జనసేన సైనికులు పర్యవేక్షిస్తారని తెలిపారు.ప్రస్తుతం రాజకీయాల్లో జవాబుదారీతనం తగ్గిపోయిందని, రాజకీయ ఎకౌంటబిలిటీ లేకుండా పోయిందని విమర్శించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వ్యక్తికి రాజకీయాల్లో ఎదగాలనే ఆకాంక్ష ఉంటుందని, తాను మరింత ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో జనసేన ద్వారా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించానని చెప్పారు. యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.సామాజిక తెలంగాణ నిర్మాణమే జనసేన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమాన భాగస్వామ్యం కల్పించే బలమైన తెలంగాణ కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.పవన్ కళ్యాణ్‌కు ప్రాంతీయ భావాలు లేవని, తెలంగాణ ప్రజలకు అవసరమైన ప్రతిసారి జనసేన అండగా నిలుస్తుందని అన్నారు. జనసేన నాయకత్వాన్ని కోరుకునే లక్షలాది మంది ప్రజలు ఉన్నారని, సమాన రాజకీయాలు నెలకొనాలని ఆకాంక్షించారు.తెలంగాణ ప్రజల సమస్యలకు ఆచరణాత్మక పరిష్కార మార్గాలు చూపిస్తూ సమగ్ర, సమానత్వ ఆధారిత సామాజిక తెలంగాణ నిర్మాణమే జనసేన ధ్యేయమని డా. గడల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.




## మైనర్ బాలికపై దారుణానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**: ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ లో మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసి, అనంతరం అపార్ట్‌మెంట్ పై అంతస్తు నుంచి కిందకు నెట్టివేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు గౌస్ పాషాకు చట్టప్రకారం కఠిన శిక్ష విధించాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా శాఖ డిమాండ్ చేసింది.బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహణ

**ఆటో,లారీ,అంబులెన్స్,గూడ్స్ డ్రైవర్లకు**

**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఐజిపి గజరావ్ భూపాల్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ,రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో బుధవారం నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్"కార్యక్రమం నిజామాబాద్ నగరంలో శ్రీరామ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆటో,లారీ,వాణిజ్య వాహనాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి అండ్ ఎల్ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు.రహదారులపై ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించడం సాధ్యమవుతుందని అన్నారు.డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ప్రత్యేకించి ఆటో, లారీ డ్రైవర్లు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలని,అధిక లోడ్‌తో ప్రయాణించకూడదని, నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని,అలసటతో లేదా నిద్రమత్తులో వాహనాలు నడపరాదని తెలిపారు.



వాహనాల ఫిట్‌నెస్,బ్రేకులు,టైర్లు,లైట్లు తదితర అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయించుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధికముగా ద్విచక్ర వాహనాదారులు మరణిస్తున్నారని,పాదాచారులు కూడా ఎక్కువ మొత్తంలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని తెలియజేశారు.నిజామాబాద్ జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ కోసం నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎంతో కృషి చేస్తుందని ఇదేవిధంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు,ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు,ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై డ్రైవర్లకు వివరించారు.అలాగే హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం,మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు,సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు.నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రజల ప్రాణాల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు.ప్రతి డ్రైవర్ రహదారి భద్రతను తన వ్యక్తిగత బాధ్యతగా భావించి నిబంధనలు పాటిస్తేనే ప్రమాద రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం కంటి పరీక్షలు,చెవి పరీక్షలు క్యాంపు నిర్వహణను ప్రారంభించడం జరిగింది.తదుపరి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ ఎన్.శుభం ప్రకాష్,నిజామాబాద్ ఏసిపి బి.ప్రకాష్ యాదవ్,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి రమేష్ రాథోడ్,ఎన్.ఎస్.సి సెక్రెటరీ డాక్టర్ కవిత రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సిఐలు,ఎస్ హెచ్ ఓ లు,ఎస్సైలు,ఐ రాడ్ జిల్లా మేనేజర్ శ్రీ హర్ష,లయన్స్ క్లబ్ డాక్టర్లు,ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్లు,ట్రాఫిక్ పోలీసులు,రవాణాశాఖ ప్రతినిధులు,ఆటో యూనియన్ సభ్యులు,లారీ యజమానులు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




అన్నపురెడ్డిపల్లి, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మంగళవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను నెం (టిఎస్ 26 ఏ 6779),పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని మండల సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**--ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**--హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించండి.**




ఏన్కూర్, నేటి శుభోదయ::రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ కోరారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏన్కూర్ మండలంలోని నూకాలంపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు అవగాహన ఉండాలని హెల్మెట్ ,సీటు బెల్టు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని, అతివేగానికి అడ్డుకట్ట వేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పిల్లలకు ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏసిపి వసుంధర యాదవ్ గ్రామస్తులతో మనమేకమై రోడ్డు భద్రత నియమాలు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సీ సీ టీ ఎన్ఎస్ పనితీరును , రికార్డు లు ఆన్లైన్ ఎంట్రీలు స్టేషన్ రైటర్లు, సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. ప్రతి డేటా కచ్చితంగా ఉండాలని పెండింగ్ పనులు సత్వర పరిష్కారం పై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలి అని ఆదేశించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం .సాంకేతిక ఆధారిత పోలీస్ సింగ్ ను బలోపేతం చేయడం మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఖమ్మం పోలీస్ శాఖ నిరంతర చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ముత్తిలింగం, ఎస్సై సంధ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**

**- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ( ఐయుఎంఎల్) పార్టీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ కు చెందిన 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ అనుబంధ, విద్యార్థి విభాగం ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం ఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఫర్వీన్ సుల్తానా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాచారానికి పాల్పడిన వ్యక్తినీ కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా భవిష్యత్తులో పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకోవాలని, ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థిని జీవితం అందాకారంగా మారిపోయిందని, ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నటువంటి ఖమ్మం లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, ఈ ఘటనపై అందరూ ముక్తకంఠంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, అదేవిధంగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ అండగా ఉంటుందని ఆమె తెలియజేశారు.

## 49వ డివిజన్ లో మేయర్ ఉమారాణి రమేష్ పర్యటన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని 49వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ,తాగునీటి సరఫరా,రోడ్ ల సమస్యలపై నగర మేయర్ ఉమారాణి రమేష్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.డివిజన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించిన మేయర్ స్థానిక కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలు,ఇబ్బందులను తెలుసుకున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం,తాగునీటి సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలు,రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఏఎంసీ నజీర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్రాజు,సానిటరీ ఇన్స్పెక్టర్ మహిపాల్,మునిసిపల్ జవాన్లు,స్థానిక కాలనీ వాసులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.నగర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తున్నామని మేయర్ ఉమారాణి రమేష్ తెలిపారు.ప్రజల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేకుండా,ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని మేయర్ తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన ఎనిమిది మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఖమ్మం జిల్లాకు ఇద్దరు , మహబూబాబాద్ జిల్లా ఒక్కరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నలుగురు, ఇంటిలిజెన్స్ ఒక్కరు బదిలీపై వెళ్ళనున్నారు.

## విరిగిన ట్రాన్స్‌ఫార్మర్ పిల్లర్

**పొంచి ఉన్న పెను ప్రమాదం.స్పందించాల్సిన విద్యుత్ అధికారులు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 10 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్- ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ప్రమాదకర పరిస్థితి నెలకొంది.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మోస్తున్న ఓ పిల్లర్ విరిగిపోయి,పక్కనే ఉన్న మరో విద్యుత్ స్తంభంపై ఒరిగి ఉండటంతో స్థానికులు,వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై ప్రతిరోజూ వేలాది మంది రాకపోకలు సాగిస్తుండగా,ప్రమాదకర స్థితిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు కూలి రహదారిపై వెళ్లే ప్రయాణికులపై పడుతుందోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది.సమీపంలోనే పెట్రోల్ బంక్ ఉండటంతో ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటే భారీ ప్రాణ,ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో బలమైన గాలులు,వర్షాల ప్రభావంతో ట్రాన్స్‌ఫార్మర్ పిల్లర్ పూర్తిగా కూలిపోయే ప్రమాదం మరింత పెరిగిందని వారు పేర్కొంటున్నారు.పరిస్థితి ఇంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం సంభవించే ముందు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి,దెబ్బతిన్న పిల్లర్‌ను తక్షణమే మార్చాలని లేదా శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే,ముందస్తు చర్యలతో ప్రాణాలను కాపాడటం అధికారుల బాధ్యత"అని ఓ వాహన దారుడు పేర్కొన్నాడు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# కూరాకుల గోపీకి టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపీకి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ నివాళులు అర్పించింది. రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో బుధవారం నిర్వహించిన గోపీ దశ దినకర్మకు హాజరైన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, స్టేట్ కౌన్సెల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, జిల్లా నాయకులు టిఎస్ చక్రవర్తి, కొరకొప్పుల రాంబాబు, కొమిరె నాగేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్ తదితరులు చిత్రపటం వద్ద పూలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. గోపీ మరణం జర్నలిస్టు వృత్తికి తీరని లోటని ఆవేదన వెలిబుచ్చారు. గోపీ భార్య క్రాంతి తో పాటు కుమార్తెలు తేజస్విని, యశస్వినిలను ఓదార్చారు. సీనియర్ జర్నలిస్టుగా గోపీ మరణం అనంతరం ఆయన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా లభించాల్సిన అన్ని సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు, ఇతర ప్రభుత్వ సదుపాయాలు పూర్తి స్థాయిలో అందేలా జిల్లా కమిటీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# మౌలిక సదుపాయాల గ్రామ అభివృద్ధే లక్ష్యం

**:సర్పంచ్ కత్తుల సుభాష్.**




రాజేంద్రనగర్,జూన్ 10(నేటి శుభోదయ):99 రోజుల ప్రణాళికలో భాగంగా మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొని శంషాబాద్ మండలంలోని ఆదర్శవంత గ్రామం గా తీర్చిదిద్దుకోవడం జరుగుతుందని ముచ్చింతల గ్రామ సర్పంచ్ కత్తుల సుభాష్ తెలిపారు.బుధవారంశంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో సర్పంచ్ కత్తుల సుభాష్ ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామంలో వీధి దీపాలు,డ్రైనేజీ సమస్యలు,చెత్త బండ్ల నిర్వహణ,మంచినీటి సరఫరా,రోడ్ల మరమ్మతులు,పెన్షన్ల మంజూరు వంటి ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ లక్ష్యం అని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లవేళలో




అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.గ్రామానికి సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.పారిశుధ్యం,పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని,భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండు,వార్డు సభ్యులు రమాదేవి,రజిని,శివకుమార్,పట్టాభి,కృష్ణ యాదయ్య,రామరాజు,సరిత,అలివేలు,పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు మేడిది నారాయణరెడ్డి మృతి

**నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పార్టీ శ్రేణులు.**



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డుకు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు మండల సమితి సభ్యుడు మేడిది నారాయణరెడ్డి(77) అనారోగ్యంతో ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ తరఫునుంచి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బానోతు రామకోటి, ఎడ్లపల్లి శంకరయ్య, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగ వెంకటనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ సీనియర్ నాయకుడు మామిండ్ల సుదర్శన్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వం విజయోత్సవ సంబరాలు

**దీర్ఘాయుష్తో ప్రధాని మోదీ ఉంది దేశాలు మరింత అభివృద్ధి చేయాలని**

**దేవాలయంలో ప్రత్యేక పూజ: తోకల శ్రీనివాస్ రెడ్డి.**



రాజేంద్రనగర్,జూన్ 10(నేటి శుభోదయ):12 సంవత్సరాల మోదీ ప్రభుత్వం విజయోత్సము కార్యక్రమంలో భాగంగా కాటేదాన్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్తో సంపూర్ణ ఆరోగ్యంతో కలకాలం నిండు నూరేళ్లు జీవితాంతం ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజ,హారతి కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మాతృభూమి సేవలో నిత్యం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీర్ఘాయుష్షు,సంపూర్ణ ఆరోగ్యం,నిరంతర శక్తి ప్రసాదించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు.మోదీ12 ఏళ్ల పాలన భారతదేశ ప్రగతికి,140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు,ప్రపంచ వేదికపై త్రివర్ణ పతాక గౌరవం మరింత ఎత్తుకు ఎదిగిన మహోన్నత ప్రయాణానికి గర్వకారణమైన సాక్ష్యంగా నిలిచిందని మోదీ సుదీర్ఘ ప్రజాసేవ విజయవంతంగా కొనసాగాలని మోదీ గారి నాయకత్వం బలమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన,వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం స్ఫూర్తినిస్తోంది,మోదీ పాలనలో వారి సేవలో ఎల్లప్పుడూ ఉండాలని నాయకులు కార్యకర్తలు కలిసి విశ్వేశ్వరుడికి అభిషేకం చేసి మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికె జనార్దన్,సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి,రావుల భాస్కర్,సంతు గౌడ్,నవారు మురళీధర్ రెడ్డి,బబ్లూ,వెంకట రమణ,కొవ్వకుల బాబు,పృధ్వీ రాజ్,ఎన్ను శంకర్ రెడ్డి,శివ,గోపాల్ నాయక్,కుర్మయ్య, రాజు స్వామి,కిరణ్,పార్టీ



నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆరోగ్యం అంటే అంత అలుసా

**- భద్రాచలం ఆసుపత్రిని ముఖ్యమంత్రి సందర్శించాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

భద్రాచలం, నేటి శుభోదయ ::: ఆదివాసి ప్రజల ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి ఇంత అలుసు ఎందుకని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఒక్కసారి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి సందర్శించి ఇక్కడ అందుతున్న వైద్యాన్ని పరిశీలించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు కార్యదర్శి వర్గ సభ్యులు బండారి కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తదితరుల బృందం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఇంచార్జ్ సూపర్ ఇండియన్స్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతిరోజు 400 నుండి 600 మంది రోగులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్నారని అందులో 80 నుండి 90 శాతం ఆదివాసి గిరిజన ప్రజలేనని అన్నారు. వందల సంఖ్యలో వస్తున్న రోగులకు వైద్య సేవలు అందించడానికి కేవలం 19 మంది డాక్టర్లు పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం 212 మంది వైద్య సిబ్బంది అవసరం కాగా కేవలం వందలోపు మాత్రమే విధుల్లో ఉన్నారంటే ఏజెన్సీ వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతుందని అన్నారు. ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ మరమ్మతులు గురై రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం జిల్లా అధికారులు కూడా పట్టించు కోవడంలేదని ఆ ఫలితంగానే




పార్తివదేహాన్ని భుజాలపై మోసుకెళ్ళే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పై కనీసం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఆస్పత్రి ఆవరణలోని మరుగుదొడ్లకు తలుపులు సైతం లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అత్యాధునికమైన స్కానింగ్ ఎక్స్రే పరికరాలు ఉన్నప్పటికీ రేడియాలజిస్ట్ లేక పరీక్షల కోసం ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లాల్సి వస్తుందని జాన్ వెస్లీ విమర్శించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలలో సమగ్ర సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలపై ఆగస్టు మొదటి వారంలో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి ప్రభుత్వ వైద్యానికి రాదని తీయకపోతే తీవ్రమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రోగులను పరామర్శిస్తూ సమస్యలను ప్రస్తావిస్తూ

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యం తీసుకుంటున్న పలువురు రోగులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిలను ఆరా తీశారు. వారికి అందుతున్న వైద్యం మందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని మరుగుదొడ్లను సైతం స్వయంగా పరిశీలించిన జాన్ వెస్లీ ఆస్పటల్ నిర్వహణలో ఉన్న లోపాలను ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కొన్ని మందులు బయట మందులు దుకాణాలకు రాస్తున్నారని రోగులు జాన్ వెస్లీకి ఫిర్యాదు చేయగా ఆ అంశాన్ని సైతం రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రానున్న వర్షాకాల సీజన్ నాటికి మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సున్నం గంగ పట్టణ ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి 20వ వార్డు నెంబర్ ఇరప అనసూర్య, కొలగాని రమేష్ నాదెండ్ల లీలావతి, కుంజా శ్రీనివాస్, చాట్ల శ్రీనివాస్ కనక శ్రీ పాల్గొన్నారు.

# ప్రముఖ దర్శకుడు భారతీరాజా కన్నుమూత

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తమిళ దిగ్గజ దర్శకుడు భారతీ రాజా మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భారతీరాజా.తమిళ సినీ చరిత్రలో గ్రామీణ కథలకు కొత్త దిశ చూపిన దర్శకుడు. వెండితెరపై పల్లె అందాలను అద్భుతంగా ఆవిష్కరించిన సినీ దిగ్గజం దర్శక ఇమయం భారతీరాజా. భారతీరాజా దర్శకత్వం వహించిన సీతాకోకచిలుక సినిమాకు తెలుగులో ఉత్తమ చిత్రంగా భారత జాతీయ చలనచిత్ర పురస్కారంతో పాటు నంది ఉత్తమ దర్శకుడు అవార్డును గెలుచుకుంది.మంగమ్మగారి మనవడు చిత్రానికి కథను, పల్నాటి పౌరుషం చిత్రానికి స్క్రీన్ప్లేను అందించారు. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా. 1977లో విడుదలైన “16 వయతినిలే” చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి సంచలనం సృష్టించారు. తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని సహజత్వంతో చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను “దర్శక ఇమయం”గా అభిమానులు పిలుస్తారు. సిగప్పు రోజక్కల్, కిజక్కే పోగుం రైల్, అలైగల్ ఓయ్వతిల్లై, ముదల్ మరియాదై, కరుత్తమ్మ వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ సినిమాలు రూపొందించిన భారతి రాజా. తన సినిమాల ద్వారా రాధా, రాధికా, రేవతి, కార్తీక్ తదితర పలువురు నటీనటులను సినీ పరిశ్రమకు పరిచయం చేసిన భారతీరాజా.

ఆరు జాతీయ పురస్కారాలు, నాలుగు ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డులు, పలు రాష్ట్ర స్థాయి అవార్డులు. భారతీయ సినీ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా 2004లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ ఆయుధ ఎళుత్తు, పాండియా నాడు, తిరుచిత్రంబలం వంటి చిత్రాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా తమిళ సినీ పరిశ్రమలో తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను అలరించిన భారతీరాజా.భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే దర్శకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.

# కూరాకుల గోపికి పలువురు నివాళులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీనియర్ జర్నలిస్టు, సీపీఐ జిల్లా నాయకులు కూరాకుల గోపి దశదిన ఖర్మ రఘునాథ పాలెం మండలం పాపటపల్లి గ్రామం నందు బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీ నేతలు, కుల పెద్దలు, జర్నలిస్టులు పాల్గొని గోపి చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించి జోహార్లు తెలియచేశారు.నివాళులు తెలియచేసిన వారిలో కొత్తగూడెం ఏం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,కోశాధికారి మడూరీ పూర్ణ చందర్ రావు, సముద్రాల శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, గుంటుపల్లి శ్రీదేవి, సాదిక్ అలీ, మున్నూరు కాపు జిల్లా, నగర నాయకులు ఉండిలా గంగాధర్, మాటేటి రవి, పసుపులేటి ఉపేందర్, ఆకుతోట రాజశేఖర్, పిన్నెల్లి శ్రీనివాసరావు, పిన్ని కోటేశ్వరరావు, వడ్డే గౌరయ్య, ఉయ్యూరు వెంకట నారాయణ, లక్ష్మీ నారాయణ, శేఖర్, బోడ వీరన్న , పగడాల మల్లేశ్ మరియు మండల, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ కు జన్మదిన శుభాకాంక్షల విలువ



**రాజేంద్రనగర్,జూన్10(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ కు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు.**

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

**చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

**వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి**




మంథని, జూన్-19,నేటి శుభోదయ:రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించిందని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లెలో 4,5 వార్డుల్లో ప్రజా సమస్యలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లోని సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కృషి చేయాలన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు విద్య, వైద్యం, సంక్షేమం, మౌలిక వసతులపై వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మెప్మా సీఓ లావణ్య, కౌన్సిలర్లు ఎరుకల స్రవంతి, నూకల కమల్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, కర్రు లింగయ్యతోపాటు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నిందితున్ని కఠినంగా శిక్షించాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం 58 వ డివిజన్ కు చెందిన ఆల్ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో చిన్నారి పాపకు జరిగిన దారుణ సంఘటనకు వ్యతిరేకంగా బుధవారం ధర్నా నిర్వహించటం జరిగింది.రౌడీ షీటర్ గౌస్ పాషా చేసిన కిరాతక దారుణ చర్య సభ్యసమాజం తలదించుకునేలా చేసిందనీ అతని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిపిఐ నాయకులు బోడ వీరన్న, 58 వ డివిజన్ ఆల్ పార్టీల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు,చాగంటి రామక్రిష్ణ, నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు, మాదినేని సీతయ్య, సత్యనారాయణ, రాంబాబు, నరసింహరావు, రామాచారి, కృష్ణచారి, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచాల్ మండల కార్యదర్శి బండి కంటి బాలయ్యకు లాల్ సలాం

**:సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు**

**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**

రాజేంద్రనగర్,జూన్10(నేటి శుభోదయ):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచాల్ మండల కార్యదర్శి బండి కంటి బాలయ్య జోహార్ లాల్ ఇస్తున్న సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పేద ప్రజల కోసం పోరాటాలు నిర్వహించిన నాయకుడు బాలయ్య అని కొనియాడారు.అనంతరం వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎల్లవేళలా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య,ముత్యాల యాదిరెడ్డి,టి రామకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కావలి నరసింహ,బాతరాజు నరసింహ,నీలమ్మ,సిపిఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్,సిపిఐ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్,జిల్లా సమితి సభ్యులు గ్యార క్రాంతి కుమార్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్, రాజు నాయక్ పాల్గొని నివాళులర్పించారు.

# రెండు వేర్వేరు పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

**- ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంట్లో ఒంటరిగా వున్న బాలికను భూక్యా నరేష్ 30సం, బాలిక ఇంట్లోకెళ్లి లైంగిక వేధింపులకు ఒడిగట్టిన నిందితుడికి మూడేళ్ల ఆరు నెలల జైలు, పన్నెండు వేలు జరిమానా, బాధితులపై దాడికి పాల్పడిన ముగ్గురికి ఆరు నెలలు జైలు , వేయి రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బి. శ్రీనివాసరావు బుధవారం తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2023 ఏప్రిల్ 9 న బాధితురాలైన బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నిందితుడైన రఘునాథపాలెం మండలం, జానబాద్ తండా చెందిన భూక్యా నరేష్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిసి అడిగేందుకు నిందుతుడి ఇంటికి వెళ్ళిన బాలిక తల్లిదండ్రులపై నిందుతుడి బంధువులు దాడి చేశారాని ఇచ్చిన ఫిర్యాదుతో రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పోక్సో, దాడి కింద కేసు నమోదు చేశారు. - ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో అదేవిదంగా 2024 ఫిబ్రవరి నెలలో బాలికను ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకోవాలని, ఫోన్లో మాట్లాడాలని భూక్యా నరేష్ తిరిగి వేదిస్తున్న నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు జానబాద్ తండా ప్రస్తుతం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న నేపథ్యంలో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ నమోదు అయిన కేసులో ఐదు ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, 21 వేల జరిమానా విదిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి గౌరవ బి. శ్రీనివాసరావు బుధవారం తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఎస్సైలు రవి, సురేష్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ సాంబాశివరావు , వెంకయ్య, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డిన గౌస్ పాషా ను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షాల ఆధ్వర్యాన ఖమ్మంలో బుధవారం సాయంత్రం భారీ ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు . ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి మొదలై మయూరి సెంటర్ మీదుగా అంబేడ్కర్ విగ్రహం కొనసాగిన ఈ ర్యాలీలో పలు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలకు చెందిన వందలాది మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయూరి సెంటర్ వద్ద రోడ్డుపై ధర్నాకు దిగి 12 ఏళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి చంపాలని కుట్ర చేసిన దుర్మార్గుడు గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని,బాలిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రముఖులు రాపర్తి శరత్,దాసరి మధు,తోట రమేష్,మాటేటి కిరణ్,ఆకుతోట శేఖర్, పగడాల మోహన్ రావు,ముత్యం కొండల్ రావు,వాసంశెట్టి రామారావు,గొట్టం శ్రీనివాసరావు,నామాల అశోక్,ఆకుల సురేష్,తీగల రాము,పీ.వీ.కుమార్,కమటం అప్పారావు, గడియాల మధు,కానూరు కిరణ్ కుమార్,తోట వెంకటేశ్వర్లు,సుంకరి పుల్లారావు తదితరులు ఆకుపచ్చ కండువాలు మెడలో ధరించి పాల్గొన్నారు.

## బూత్ కమిటీలే కాంగ్రెస్ పార్టీ పునాదులు

- రాబోయే ఎన్నికల్లో బిఎల్ఏ ల పాత్ర కీలకం

ఎం పి రామ సహాయం రఘురాం రెడ్డి



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం క్లబ్ లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బిఎల్ఏ లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎం పి రఘురాం రెడ్డి మాట్లాడుతూ "ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం బూత్ స్థాయిలో గెలిస్తేనే సార్థకం అవుతుంది. ఒక్కో బిఎల్ఏ అంటే ఒక్కో సైనికుడు. ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు, డబ్బు ప్రలోభాలను మీరు తిప్పికొట్టాలి. ఆరు గ్యారంటీల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేయాలి" అని పిలుపునిచ్చారు. 18 ఏళు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి తొలగింపు, అడ్రస్ మార్పులు ఫారం-6, 7, 8 ద్వారా వెంటనే చేయించాలన్నారు. బిఎల్ఓ లతో సమన్వయం చేసుకొని బూత్‌లో 100 శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని చెప్పారు. పోలింగ్ రోజు ఏజెంట్‌గా మీరు చూపే చొరవే మన గెలుపును నిర్ణయిస్తుంది" అని సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బిఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి ఓటు కాంగ్రెస్‌కే పడేలా చూడడం బిఎల్ఏల వంతు అని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా డీసీసీ నేరుగా అండగా ఉంటుంది" అని జిల్లా అధ్యక్షురాలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపి సీ సీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్వాల్ శీను, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, అర్జున్ రావు, అంతోటి పాల్, ఎం ప్రసాద్ బాబు, మంద హనుమంతరావు, కోదుమూరి శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, నాగార్జున శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి శేఖర్, రంగారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దెల రమేష్, అబ్బర్వర్ రాథోడ్ డిసిసి జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 42వ డివిజన్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం సమర్పించిన లింగారాజుయాదవ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 42వ డివిజన్‌లో నిర్వహించిన వార్డు సమస్యల పరిష్కార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ బుధవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట గొల్లబజార్ ప్రాంతంలోని ప్రధాన రహదారి దెబ్బతినడంతో పాటు మున్సిపాలిటీ నిర్మించిన కాలువలు రోడ్డు స్థాయి కంటే ఎత్తుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వైరా రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గం జడ్పీ సెంటర్ వద్ద ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగిన సమయంలో ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని, అధిక ట్రాఫిక్ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే నిజాంపేటలోని ఆంజనేయస్వామి దేవాలయం పరిసర ప్రాంతంలో చెట్ల కొమ్మలు అధికంగా పెరిగి ఇళ్లపై పడే ప్రమాదం ఉందని, వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

## దీర్ఘకాల ప్రధానిగా మోదీ

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ ఎండోమెంట్ సెల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అత్యధిక కాలం భారతదేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ పేరు నమోదు కావడం సందర్భంగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ, ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపు రాజ రామచంద్రరావు, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్యప్రకాశ్‌రావు పిలుపు మేరకు ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్టేట్ జాయింట్ కన్వీనర్ ఈశ్వర ప్రగడ రామారావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ మారుతి వీరభద్ర ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పేరుతో పూజలు నిర్వహించి, శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆయనకు ఆయురారోగ్యాలు, పరిపాలనా దక్షత మరింత పెరిగి, భారతదేశం ప్రపంచ వేదికపై మరింత ఔన్నత్యాన్ని సాధించాలని ప్రార్థించారు. దేశ అభివృద్ధికి మోదీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ ఈశ్వర ప్రగడ రామారావు, జిల్లా కన్వీనర్ మారుతి వీరభద్ర ప్రసాద్ శర్మ, అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుమారునికి చికిత్స కోసం ఆర్థిక సహాయం

- చేయూత అందించిన టి.జె.ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్



ఖమ్మం, నేటి శుభోదయ :: వి ఫైవ్ కోఆర్డినేటర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ కే. వెంకటేశ్వర్లు ( కే. వి) కుమారునికి శస్త్ర చికిత్స కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా కమిటీ చేయూత అందించింది. కే. వి. కుమారునికి తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తి వెన్నుముక్కకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు బుధవారం ఖమ్మంలో జర్నలిస్టు కెవికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా వారు స్పందిస్తూ టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ బాధిత జర్నలిస్టు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహకారాన్ని ఇప్పటికే అనేకమందికి తమ యూనియన్ పక్షాన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, నాయకులు కళ్యాణ్, జక్కుల వెంకటరమణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధుకు మతి భ్రమించింది

దుద్దిళ్ళ జపం చేయకుంటే పుట్టకు పూట గడవదు మాజీ ఎమ్మెల్యే పుట్ట పై విరుచుకుపడ్డ ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న




మంథని, జూన్-10,నేటి శుభోదయ:మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు మతి భ్రమించిందని, ప్రతి రోజు దుద్దిళ్ళ జపం చేయకుంటే పూట గడవదని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ కక్షలతో తమపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని, మంత్రి శ్రీధర్ బాబు మంథని అభివృద్ధికి అధిక నిధులు తీసుకువస్తుంటే మధు ఓర్వలేకపోతున్నాడని ఆయన పేర్కొన్నారు. మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, సోదరుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులపై అసత్య ఆరోపణలు చేస్తూ పుట్ట మధు పూట గడుపుకుంటున్నారన్నారు. మంథని అభివృద్ధి కోసం తమ కష్టపడుతుంటే, రాజకీయ ఓనమాలు రాని పుట్ట మధుకు మతిభ్రమించిపోతుందన్నారు. ముత్తారం మండలంలో ఒకరి చావుకు కారణమైన వ్యక్తి గురించి పుట్ట మాట్లాడడం సిగ్గుచేటని అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాము మంథని నియోజకవర్గంలో చేపట్టిన పనులను ప్రస్తావిస్తూ, ప్రత్యర్థుల పాలనలో జరిగిన వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. వెంకటాపూర్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి, మంథనిలో అద్దాలమేడ కట్టుకొని మున్నూరు కాపు బిడ్డలకు ఉసురు పోసుకుంటున్నాడని ఆయన గుర్తు చేశారు. వృథాపు ఆలోచనలతో పుట్ట మధు మెదడు చితిలి పోయే ప్రమాద ఉందని ఆయన జోష్యం చెప్పారు. బ్రాహ్మణులను ద్వేషించినవారెవ్వారు బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాలను ప్రేమించే వ్యక్తి శ్రీధర్ బాబు అని ఆయన గుర్తు చేశారు. నమ్మిన వారినే నట్టేట ముంచే స్వార్థం కలిగిన పుట్ట మధు నిజస్వరూపాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడో గుర్తించారని జీవితంలో మళ్లీ ఎన్నికల్లోను పుట్ట మధు గెలవడని ఆయన తెలిపారు. రాజకీయ బిక్ష పెట్టిన దుద్దిళ్ళ కుటుంబానికి ద్రోహం చేసిన పుట్ట మధు ప్రజలకు ద్రోహం చేయడంలో దిట్ట అన్నారు. పుట్ట మధు చేసిన జరిపిన అక్రమాలను, అన్యాయాలను ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాజకీయాల్లో హుందాతనాన్ని పాటించాలని, అవాస్తవాలతో ప్రజల ముందుకు వస్తే ప్రజలు చీధరించుకుంటారనే ఇంగిత జ్ఞానం కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ప్రజలే అంతిమ నిర్ణేతలని, ఎవరు ఏమి చేస్తున్నారో మంథని నియోజకవర్గ ప్రజలకు పూర్తి అవగాహన ఉందన్నారు. తమ నాయకుడు శ్రీధర్ బాబు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పనులకు ప్రజల మద్దతు, సహకారం ఉందని, అభివృద్ధి పథంలో మంథనిని నడిపిస్తామని వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సుయేందర్ రెడ్డి, ఏఎంసి (సింగిల్ విండో ) చైర్మన్ కొత్త శ్రీనివాస్, రాష్ట్ర విద్యుత్ బోర్డ్ సభ్యులు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, బండ కిషోర్ రెడ్డి, ఎరుకల ప్రవీణ్, ఆకుల కిరణ్, పోలు శివ, మంథని సురేష్, తోకల మల్లేష్, ఊదరి శంకర్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టోని గూడ గ్రామపంచాయతీ గ్రామసభలో 99 రోజుల ప్రణాళికలో పలు అభివృద్ధి పనులకు పరిష్కారం

సర్పంచ్ కాట్రావత్ చాప్లి భాస్కర్ నాయక్.

కేశంపేట్,జూన్10(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళికలో గ్రామంలో అనేక సమస్యలకు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని పుట్టొని గూడ సర్పంచ్ కాట్రావత్ చాప్లి భాస్కర్ నాయక్ తెలిపారు. బుధవారం పుట్టొని గూడ గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ





కార్యదర్శి సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది. వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త,పొడి చెత్త,శానిటరీ చెత్త,ప్రత్యేక హానికర చెత్తను వేర్వేరుగా సేకరించడం,వాటి నిర్వహణలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాట్రావత్ చాప్లి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న వ్యాపార సముదాయాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినంగా శిక్షించడం జరుగుతుందని షాపు యాజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. గ్రామ అభివృద్ధి,పారిశుధ్య నిర్వహణ,విద్యుత్ సమస్య, బి ఎల్ ఓ వాటిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేసి పుట్టోని గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వేముల రాజు,కేశంపేట మండలం ఏపిఎం కవిత,కేశంపేట మండలం సిసి కమిటీ కోఆర్డినేటర్ యాదయ్య,బి ఎల్ ఓ భానుచందర్,పరందాములు,గ్రామ వార్డు సభ్యులు





కేశంపేట నరసింహ,పట్నం కుమార్,రమేష్,రాములు,పెద్దిని జయమ్మ కృష్ణ,లక్ష్మి,అంజమ్మ,ఆశ వర్కర్ మల్లెల అరుణ,గ్రామ పెద్దలు,మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

కర్నూలు జూన్ 10:నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరంలోని నాగేశ్వరావు యాదవ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, "జై బాలయ్య" అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ టీడీపీ నాయకులు నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ, బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, అలాగే బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ ఒ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా పేదలకు వైద్య సేవలు అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. అలాంటి ప్రజానాయకుడి జన్మదినం ప్రతి అభిమానికి పండుగ వంటిదని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ, బాలకృష్ణ ఆయురారోగ్యాలతో శతవసంతాలు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరావు యాదవ్, సీనియర్ టీడీపీ నాయకులు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కర్నూలు జూన్ 10 :మత్తు పదార్థాల నిర్మూలనతోనే ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఈగల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన బ్రోచర్లు, వాల్ పోస్టర్లను సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా, యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అలవాటు వ్యక్తి, కుటుంబం, సమాజ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని సూచించారు. అలాగే ఎన్‌డీపీఎస్ చట్టం-1985పై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించి, ఈగల్ విభాగం చేపడుతున్న వివిధ అవగాహన, నిరోధక చర్యల గురించి వివరించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు పోలీసులు, ఈగల్ టీం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలీషా, కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మోదీ పరిపాలనకు 12 సంవత్సరాలు పూర్తి సందర్భంగా ప్రత్యేక పూజలు

కర్నూలు జూన్ 10:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలోని బళ్ళారి చౌరస్తా సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి. వి .ఎన్ . మాధవ్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రంగుల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక అభిషేకాలు, శివార్చనలు నిర్వహించారు. మోదీ సమర్థ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందని, సంక్షేమం, అభివృద్ధి, జాతీయ గౌరవం వంటి రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని నాయకులు పేర్కొన్నారు. "వికసిత్ భారత్" లక్ష్య సాధనకు మోదీ నాయకత్వం కోట్లాది భారతీయులకు స్ఫూర్తిగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. దేశ ప్రజల సంక్షేమం, భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థిస్తూ భగవంతుని ఆశీస్సులు మోదీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, రాష్ట్ర నాయకుడు చామకూర వీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉపాధ్యక్షురాలు మస్తాన్ బి. అనిత, రఘు, విజయ్, పాండు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 1217 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

నందికొట్కూర్ జూన్ 10:నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని పగిడ్యాల మండలంలో నిర్వహించిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు 1217 పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని వృథా చేస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రాలను ముద్రించారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తోందని తెలిపారు. రైతుల హక్కులను పరిరక్షిస్తూ పారదర్శక పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల కన్వీనర్ పల్చని మహేష్ రెడ్డి, పుల్యాల రాజశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వాసు రెడ్డి, సిరి గౌడ్, గ్రామ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహణ

కర్నూలు జూన్ 10 :కర్నూలులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యుత్, పాఠశాల విద్య తదితర కీలక అంశాలపై సమీక్ష నిర్వహించి, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు.